epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

SAMAYAM



epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131



సంపుటి : 18 సంచిక : 223 | ఎడిటర్ : విక్రం కుమార్ | మంగళవారం 22 ఏప్రిల్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5


# తదుపరి పోప్ ఎవరు?

- రహస్యంగా ఎన్నుకోనున్న కార్డినళ్లు
- 20 రోజుల వరకూ పట్టే అవకాశం

**సమయం న్యూస్,** పోప్ ఫ్రాన్సిస్ అస్తమయంతో 130 కోట్ల మంది క్యాథలిక్కులను ప్రాతినిధ్యం వహించే వాటికన్ చర్చికి తదుపరి అధిపతి ఎవరన్న దానిపై ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం ఉన్న కార్డినళ్లలో ఒకరు ఆ పదవిని చేపడతారు. ఇందుకోసం శతాబ్దాలుగా అనుసరిస్తున్న రహస్య ఓటింగ్ విధానంలోనే కార్డినళ్లు కొత్త పోప్‌ను ఎన్నుకోనున్నారు. బాప్టిజం అనుసరించే పురుష క్యాథలిక్ పోప్‌గా ఎన్నికవుతారు. 1378 నుంచీ కార్డినళ్లలో ఒకరినే పోప్‌గా ఎన్నుకుంటున్నారు. అయితే పోప్‌గా ఎన్నికయ్యే వ్యక్తి మూడింట రెండొంతుల మెజారిటీ సాధించాల్సి ఉంటుంది.

**ఇన్‌ఛార్జిగా ఎవరు?**

పోప్ మరణిస్తే కామెర్లెంగోగా (చాంబర్లైన్) వ్యవహరిస్తున్న కార్డినల్.. తప్పనిసరిగా ధ్రువీకరించాలి. పాపల్ అపార్ట్‌మెంటుకు సీల్ వేయాలి. కొత్త పోప్ వచ్చేవరకూ ఆయనే వాటికన్ బాధ్యతలను చూస్తారు. ఐర్లాండ్‌లో జన్మించిన అమెరికన్ కెవిన్ ఫారెల్ కామెర్లెంగోగా ప్రస్తుతం ఉన్నారు.

తరువాయి 2లో





# ఉపాధికి గండి

- 6.5 కోట్ల పనిదినాలే మంజూరు చేసిన కేంద్రం
- నిరుటి కంటే 1.5 కోట్లు తగ్గింపు
- కేంద్రానికి లేఖ రాసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం

**సమయం న్యూస్, హైదరాబాద్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనిదినాల్లో కేంద్ర ప్రభుత్వం భారీగా కోత విధించింది. 202526 ఆర్థిక సంవత్సరానికి 12 కోట్ల పనిదినాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరగా.. 6.5

తరువాయి 2లో

## ద్వైపాక్షిక సంబంధాలపై
# మోదీ, వాన్స్ సమీక్ష

- వాణిజ్య ఒప్పందంపై చర్చల్లో పురోగతిపై సంతృప్తి
- పలు అంతర్జాతీయ అంశాలపైనా ప్రధాని, అమెరికా ఉపాధ్యక్షుడి చర్చలు
- కుటుంబంతో కలిసి ఢిల్లీలో వాన్స్ విహారం

2లో



# 18 నోటిఫికేషన్ల జారీకి ఏపీపీఎస్సీ సిద్ధం

- ఎస్సీ వర్గీకరణ దృష్ట్యా శాఖల వారీగా రోస్టర్ పాయింట్ల ఖరారు కీలకం

**సమయం న్యూస్, అమరావతి:** రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వచ్చినందున ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి మార్గం సుగమమైంది. ఇప్పటికే మెగా డీఎస్సీ ప్రకటన జారీ కాగా, అదే మాదిరిగా ఏపీపీఎస్సీ కూడా పెండింగ్‌లో ఉన్న నోటిఫికేషన్ల

తరువాయి 2లో



# పెట్టుబడులు పెట్టండి

- జపాన్ వ్యాపారవేత్తలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానం
- 'వరల్డ్ ఎక్స్‌పో'లో తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభించిన సీఎం

**సమయం న్యూస్, హైదరాబాద్:** "తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి.. నవ ప్రపంచాన్ని నిర్మిద్దాం" అని జపాన్ వ్యాపారవేత్తలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఆయన వివరించారు. జపాన్‌లోని ఒసాకాలో జరిగిన 'వరల్డ్ ఎక్స్‌పో'లో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సోమవారం పాలుపంచుకుంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలతో విడివిడిగా సమావేశమైంది. రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై వారితో చర్చించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "ఒసాకాలో జరుగుతున్న 'వరల్డ్ ఎక్స్‌పో'లో పాలుపంచుకున్న దేశంలోని మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలవడం గర్వంగా ఉంది. తెలంగాణ, జపాన్‌ల మధ్య

తరువాయి 2లో

## శ్రీరామసాగర్, నిజాంసాగర్‌లలో
# పూడిక తీయిస్తాం

- నెల రోజుల్లో టెండర్లు
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- రైతుభరోసా ఆలస్యానికి మన్నించాలి..
- త్వరలో మిగతా వారి ఖాతాల్లో జమ: మంత్రి
- నిజామాబాద్‌లో రైతు మహోత్సవం ప్రారంభం

**సమయం న్యూస్, హైదరాబాద్ :** నిజామాబాద్: శ్రీరామసాగర్, నిజాంసాగర్ జలాశయాల సామర్థ్యం పెంచేందుకు పూడిక తొలగింపు చేపడతామని, ఇందుకు నెల రోజుల్లో టెండర్లు పిలుస్తామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. గత ప్రభుత్వం రూ. లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కడితే.. మూడేళ్లకే కూలిందన్నారు. మనను,

తరువాయి 2లో



# మాకు నష్టం కలిగించారో.. ఖబడ్దార్

- అటు అమెరికా, ఇటు డ్రాగన్ హెచ్చరికలు
- అడకత్తెరలో ప్రపంచ దేశాలు

2లో



# ఉపాధికి గండి



- 6.5 కోట్ల పనిదినాలే మంజూరు చేసిన కేంద్రం
- నిరుటి కంటే 1.5 కోట్లు తగ్గింపు
- కేంద్రానికి లేఖ రాసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం

2లో

# రోదసిలో సేద్యం చేయనున్న శుభాంశు!

- ఐఎస్ఎస్‌లో ఏడు ప్రయోగాలు నిర్వహించబోతున్న ఇస్రో
- భవిష్యత్ అంతరిక్ష యాత్రికుల ప్రయోజనం కోసమే..

2లో



# ద్వైపాక్షిక సంబంధాలపై మోదీ, వాన్స్ సమీక్ష

దిల్లీ: ఉభయ దేశాల ప్రజలకు మేలు కలిగేలా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు భారత్, అమెరికా కొనసాగిస్తున్న చర్చల్లో పురోగతిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అగ్రరాజ్య ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంధనం, వ్యూహాత్మక సాంకేతికతలు, రక్షణ తదితర రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పెంచుకోవడంపై దృష్టిసారించాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం సోమవారం భారత్‌కు వచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ ప్రధాని మోదీతో దిల్లీలో భేటీ అయ్యారు. ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతిని వారిద్దరూ సమీక్షించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సహా పలు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపైనా సమాలోచనలు జరిపారు. దౌత్యం, చర్చలు మాత్రమే సమస్యల పరిష్కారానికి మార్గాలని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఏడాది భారత్‌లో చేపట్టనున్న పర్యటన కోసం తాను ఉత్సాహంగా ఎదురుచూస్తున్నట్లు వాన్స్‌తో మోదీ పేర్కొన్నారు. విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్, జాతీయ భద్రత సలహాదారు అజిత్ డోభాల్ తదితరులు భేటీలో పాల్గొన్నారు. వాన్స్‌తోపాటు పర్యటనకు విచ్చేసిన తెలుగు మూలాలున్న ఆయన సతీమణి ఉషా చిలుకూరి, మరికొందరు అమెరికా అధికారుల కోసం ప్రధాని ప్రత్యేక విందు ఏర్పాటుచేశారు. దిల్లీలోని తన నివాసంలో వాన్స్ దంపతులతో కలిసి మోదీ కలియతిరిగారు. వారి పిల్లలను ముద్దు చేస్తూ..సరదాగా ముచ్చటించారు. చిన్నారులకు నెమలి పింఛాలను అందజేశారు. ఉషతోనూ మోదీ మాట్లాడారు. ఈ భేటీ వీడియోను ప్రధాని సామాజిక మాధ్యమాల్లో షేర్ చేశారు.

*** అక్షర్‌ధామ్ ఆలయాన్ని సందర్శించి..**

అంతకుముందు, 'ఎయిర్‌ఫోర్స్ 2' విమానంలో విచ్చేసిన వాన్స్‌కు దిల్లీలోని పాలం ఎయిర్‌బేస్‌లో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్వాగతం పలికారు. పిల్లలతో కలిసి వాన్స్ దంపతులు తొలుత స్వామినారాయణ్ అక్షర్‌ధామ్ ఆలయాన్ని సందర్శించారు. గొప్ప శిల్పకళా నైపుణ్యంతో నిర్మించిన అక్షర్‌ధామ్ ప్రధానంగా తమ పిల్లల్ని ఎంతగానో ఆకట్టుకుందని ఆలయ అతిథుల పుస్తకంలో వాన్స్ రాశారు. స్థానిక జన్‌పథ్‌లోని సెంట్రల్ కాటేజ్ ఇండస్ట్రీస్ ఎంపోరియం (సీసీఐఈ)ను వాన్స్ కుటుంబం సందర్శించింది. వాన్స్ దంపతుల కుమారులు ఇవాన్ (8), వివేక్ (5), కుమార్తె మీరాబెల్ (3) భారతీయ సంప్రదాయ దుస్తుల్లో కనిపించి అందరి దృష్టినీ ఆకర్షించారు. ఇవాన్, వివేక్ కుర్తా పైజామా.. మీరాబెల్ అనార్కలీ సూట్, జాకెట్ ధరించి సందడి చేశారు. వారి ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

## పెట్టుబడులు పెట్టండి

(మొదటిపేజీ తరువాయి)

చక్కటి సంబంధాలున్నాయి. వీటిని దీర్ఘకాల భాగస్వామ్యంగా మార్చుకుందాం. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పనిచేద్దాం'' అని సీఎం పిలుపునిచ్చారు. ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతోందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణతో పాటు ఒసాకా, ప్రపంచంతో కలిసి అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పేర్కొన్నారు.

**30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ: శ్రీధర్‌బాబు**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ''ఐటీ, బయో టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు సాధించింది. వీటితో పాటు ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ రంగాల పరిశ్రమలకు తెలంగాణలో అనుకూల వాతావరణం ఉంది. హైదరాబాద్ సమీపంలో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీపై ఈ సిటీ ఆధారపడుతుంది. జపాన్‌కు చెందిన మారుబెని కార్పొరేషన్‌తో ఫ్యూచర్ సిటీలో ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేస్తున్నాం. హైదరాబాద్ చుట్టూ 370 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్(ఆర్ఆర్ఆర్), రేడియల్ రోడ్లతో పాటు ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్‌ల మధ్య ఉన్న జోన్‌లో విద్యుత్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, ఏరో స్పేస్ పరిశ్రమలకు అనువైన వాతావరణం ఉంది. ఎగుమతులకు వీలుగా సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్ట్‌ను తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నాం. మూసీ పునరుజ్జీవంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వేని అభివృద్ధి చేసేందుకు టోక్యో, ఒసాకా నగరాలను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉంది'' అని అన్నారు. నైపుణ్యాల శిక్షణతో పాటు నాణ్యత, క్రమశిక్షణకు అద్దం పట్టేలా 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ఏర్పాటు చేశామని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ అన్నారు. ఈ యూనివర్సిటీ రాష్ట్రంలో ఉపాధి, వ్యాపార అవకాశాలను రెట్టింపు చేస్తుందన్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ పెవిలియన్**

కిటాక్యూషు నుంచి ఒసాకా చేరుకున్న ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం భారత పెవిలియన్‌లో అడుగుపెట్టింది. అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఒసాకా ఎక్స్‌పో నిర్వహిస్తారు. అందులో పాల్గొన్న దేశంలోని తొలి రాష్ట్రం తెలంగాణ కావటం విశేషం. ఈ ఎక్స్‌పోలో తెలంగాణ పెవిలియన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇందులో రాష్ట్ర సాంకేతిక పురోగతి, సాంస్కృతిక వారసత్వం, పర్యాటక సంపదను ప్రతిబింబించే ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. తెలంగాణ సంస్కృతి, పారిశ్రామిక అనుకూల వాతావరణం, కళలు, పర్యాటక ఆకర్షణలను సందర్శకులకు వివరించారు.

## రోదసిలో సేద్యం చేయనున్న శుభాంశు!

దిల్లీ: వచ్చే నెలలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) పయనమవుతున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అక్కడ బస చేసే 14 రోజులు తీరికలేకుండా గడపనున్నారు. ఈ యాత్రలో ఆయన కనీసం ఏడు ప్రయోగాలు నిర్వహించనున్నారు. ఇందులో.. పంటల సాగు, రోదసిలో నీటి ఎలుగుబంట్ల జీవనంపై పరిశోధనలు వంటివి ఉంటాయి.

* యాక్సియమ్ మిషన్4 (ఏఎక్స్4)లో భాగంగా మే నెలలో శుక్లాతోపాటు అమెరికా, హంగరీ, పోలండ్‌లకు చెందిన మరో ముగ్గురు వ్యోమగాములు ఐఎస్ఎస్‌కు పయనమవుతున్న సంగతి తెలిసిందే. ఈ యాత్రలో అమెరికా రోదసి సంస్థనాసా, ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)ల భాగస్వామ్యంతో ఏడు ప్రయోగాలను భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) నిర్వహించనుంది.

* ఐఎస్ఎస్‌లో నీటి ఎలుగుబంట్లు మనుగడ, పునరుత్పత్తి తీరుతెన్నులను ఇస్రో పరిశీలించనుంది. వీటి జన్యు వ్యక్తీకరణ పోకడల్లో వచ్చే మార్పులను విశ్లేషించనుంది. భూమిపై బయోటెక్నాలజీ రంగంలో వినూత్న ఆవిష్కరణలకు ఇది వీలుకల్పిస్తుందని భావిస్తున్నారు. ఈ చిన్న జీవులు పుడమిపై దాదాపు 60 కోట్ల సంవత్సరాలుగా మనుగడ సాగిస్తున్నాయి. ఈ క్రమంలో ఎన్నో విపత్తులను తట్టుకొని ఈ జాతి నిలబడింది. భవిష్యత్‌లోనూ వాతావరణ మార్పులను ఇవి ఎదుర్కోగలవని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

* రోదసిలో ఉండే భారరహిత స్థితిలో వ్యోమగాములు ఎలక్ట్రానిక్ డిస్ప్లేలను ఎలా నిర్వహిస్తారన్నదానిపై కూడా ప్రయోగం ఉంటుంది. తద్వారా అంతరిక్షంలో కంప్యూటర్ తెరల వినియోగం వల్ల శారీరక, విషయగ్రహణ సామర్థ్యం పరంగా పడే ప్రభావాన్ని అర్థం చేసుకోవడానికి వీలవుతుంది. ఒక అంశంపైకి దృష్టిని కేంద్రీకరించడం, వేగంగా కంటిపాపను కదిలించడం వంటి అంశాలపై భారరహిత స్థితి చూపే ప్రభావాన్ని అర్థం చేసుకోవడానికి ఈ పరిశోధన దోహదపడుతుంది. ఈ మార్పులు.. వ్యోమగామి ఒత్తిడి స్థాయిపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయన్నది కూడా తెలుసుకోవచ్చు. భవిష్యత్‌లో వ్యోమనౌకల్లో వాడే కంప్యూటర్ల డిజైన్, వ్యోమగాముల పనితీరులో చేయాల్సిన మార్పుల గురించి అవగాహన పెంచుకోవడానికి ఇది వీలు కల్పిస్తుంది.

* భారరహితస్థితి వల్ల మూడు రకాల మైక్రో ఆల్గేల ఎదుగుదల, జీవక్రియలపై పడే ప్రభావాన్ని అర్థం చేసుకోవడానికి మరో ప్రయోగాన్ని ఇస్రో నిర్వహించనుంది. ఈ చిన్న జీవుల్లో ప్రొటీన్, లిపిడ్, ఇతర ప్రయోజనకర పదార్థాలు పుష్కలంగా ఉన్నాయి. సుదీర్ఘ అంతరిక్ష యాత్రల్లో వీటిని ఆహారంగా వ్యోమగాములు ఉపయోగించే అవకాశం ఉంది.

* ఈఎస్ఏతో చేపట్టే మరో ప్రాజెక్టు కింద సయనోబ్యాక్టీరియాపై పరిశోధనలు సాగించనున్నారు. నీటిలో ఉండే ఈ జాతి సూక్ష్మజీవులకు కిరణజన్యసంయోగ క్రియ సామర్థ్యం ఉంది.

## శ్రీరామసాగర్, నిజాంసాగర్‌లలో పూడిక తీయిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

మన పిల్లల్ని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి ప్రయోజనం లేకుండా ఖర్చు చేశారని విమర్శించారు. సాగులో శాస్త్రీయ, యాంత్రీకరణ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు నిజామాబాద్ జిల్లా కేంద్రం గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల మైదానంలో మూడు రోజులపాటు నిర్వహించనున్న రైతు మహోత్సవం సోమవారం ప్రారంభమైంది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు చెందిన 150 స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి మంత్రి ఉత్తమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ధాన్యం ఉత్పత్తి, కొనుగోళ్లలో రాష్ట్రం రికార్డు నెలకొల్పిందని, కాళేశ్వరం నీరు లేకుండానే గత వానాకాలం, యాసంగిలో కలిపి రాష్ట్రంలో 281 లక్షల టన్నుల ధాన్యం పండిందన్నారు. ఈ స్థాయిలో ఉత్పత్తి, కొనుగోళ్లు జరిపిన రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని తెలిపారు. సన్నబియ్యం పంపిణీ ద్వారా దొడ్డు బియ్యం అక్రమ దందాకు చెక్ పెట్టామన్నారు.

**రైతులను విదేశాలకు తీసుకెళ్తాం : తుమ్మల**

రైతులకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటున్నామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఆర్థిక కష్టాలున్న ఇంట్లో పెళ్లి జరిగితే ఎలా ఉంటుందో.. ప్రభుత్వ పరిస్థితి అలాగే ఉందని, అర్థం చేసుకోవాలన్నారు. పంటనష్ట పరిహారం త్వరలోనే అందిస్తామని ప్రకటించారు. రైతుభరోసా డబ్బులు మార్చి 31 వరకు వేస్తామని చెప్పి అందరికీ వేయలేకపోయామని, ఆలస్యానికి మన్నించాలని, త్వరలో మిగతా వారి ఖాతాల్లో జమవుతాయని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో రైతులను ఇజ్రాయెల్ తీసుకెళ్లామని, ఆధునిక, శాస్త్రీయ పద్ధతులతో వ్యవసాయం చేసే దేశానికి మన రైతులను మళ్లీ తీసుకెళ్తామన్నారు. పొద్దుతిరుగుడు, జొన్న, మొక్కజొన్న కొనాలని రైతులు, తమ పార్టీ నేతల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని, ప్రభుత్వానికి నష్టం వచ్చినా.. మద్దతు ధరతో కొంటామని మాటిచ్చారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం దాదాపు రూ.8 లక్షల కోట్ల అప్పులు చేయడంతో వడ్డీల భారం తమ ప్రభుత్వంపై పడుతోందని ఆరోపించారు. రైతుల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ పాలన సాగుతోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు. అధికారులు, మంత్రులు వ్యవసాయ విధానాలపై అధ్యయనానికి విదేశాలకు వెళ్తుంటారని, వెంట రైతులను తీసుకెళ్తే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. దీనిపై మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించారు. నిజాంసాగర్ నిర్మాణంతో ఆంధ్ర ప్రాంతంలోని ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాల నుంచి రైతులు ఇక్కడికి వచ్చి స్థిరపడి వ్యవసాయం చేస్తూ.. తమ వాళ్లకూ నేర్పారని మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మంత్రి తుమ్మల స్పందిస్తూ వారంతా నిజాం కాలంలోనే వచ్చి స్థిరపడ్డారని సర్దిచెప్పారు. ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, రాకేశ్‌రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు రాజీవ్‌గాంధీ హన్మంతు, ఆశిష్ సాంగ్వాన్, పసుపు బోర్డు జాతీయ ఛైర్మన్ పల్లె గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాకు నష్టం కలిగించారో.. ఖబడ్దార్

బీజింగ్: కరవమంటే కప్పకు కోపం.. విడువమంటే పాముకు కోపం..! ఇదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార వాణిజ్య సుంకాలు విధించినప్పటి నుంచి చాలా ప్రపంచ దేశాల పరిస్థితి. చైనా, అమెరికాల మధ్య వాణిజ్య యుద్ధం పరాకాష్ఠకు చేరిన నేపథ్యంలో పలు దేశాల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా తయారైంది. ఈ రెండు దేశాలు.. ఇప్పుడు మిగతా దేశాలను బెదిరించడం ప్రారంభించాయి. చైనాతో వాణిజ్యాన్ని తగ్గించుకుంటే సుంకాలపై రాయితీలిస్తామని.. లేకపోతే విరుచుకుపడతామని అమెరికా హెచ్చరిస్తుంటే.. అగ్రరాజ్య ఒత్తిడికి తలొగ్గి తమ ప్రయోజనాలకు భంగం కలిగించేలా ఏ దేశమైనా వ్యవహరిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని చైనా చెబుతోంది.

**అలాగైతేనే ఉపశమనం..!**

సుంకాల నుంచి ఉపశమనం పొందాలంటే చైనాతో ఆర్థిక బంధాన్ని తెంచుకోవాలని వాణిజ్య చర్చల్లో వివిధ దేశాలకు ట్రంప్ సర్కారు షరతులు పెడుతోంది. చైనా నుంచి దిగుమతులు చేసుకోవద్దని, ఆయా దేశాల్లో బీజింగ్ కంపెనీల ఏర్పాటును కూడా తిరస్కరించాలంటోంది. భారత్, జపాన్ సహా 70కు పైగా దేశాలు ప్రస్తుతం అమెరికాతో సుంకాలపై చర్చలు జరుపుతున్నాయి అగ్రరాజ్యం పెడుతున్న ఈ షరతులపై బీజింగ్ ఘాటుగా స్పందించింది. తమ దేశ ప్రయోజనాలకు నష్టం కలిగించేలా ఏ దేశమైనా అగ్రరాజ్య ఒత్తిడికి తలొగ్గి నిర్ణయాలు తీసుకుంటే తాము ఊరుకొనే ప్రసక్తి లేదని హెచ్చరించింది.

## ఉపాధికి గండి

హైదరాబాద్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనిదినాల్లో కేంద్ర ప్రభుత్వం భారీగా కోత విధించింది. 202526 ఆర్థిక సంవత్సరానికి 12 కోట్ల పనిదినాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరగా.. 6.5 కోట్ల పనిదినాలనే కేంద్రం మంజూరు చేసింది. నిరుడు 8 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా.. ఈసారి అందులో 1.5 కోట్లు తగ్గించింది. డిమాండ్ ఆధారంగా కాకుండా అవసరాల ప్రాతిపదికన పనులు చేపట్టాలంటూ రాష్ట్రానికి రాసిన లేఖలో కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

**నాలుగేళ్లుగా పెద్దఎత్తున పనులు**

ఉపాధి హామీ కింద నాలుగేళ్లుగా రాష్ట్రంలో పెద్దఎత్తున పనులు చేపట్టారు. కేంద్రం ఏటా 8 కోట్ల చొప్పున పనిదినాలు మంజూరు చేస్తుండగా.. వాటికన్నా ఎక్కువ పనులు జరుగుతున్నాయి. 202122లో 10 కోట్లు, 202223లో 10 కోట్లు, 202324లో 11 కోట్లు, 202425లో 12 కోట్ల పనిదినాలు పూర్తి చేశారు. ఈ ఏడాది మాత్రం పనిదినాలను కేంద్రం 6.5 కోట్లకే పరిమితం చేయడంతో పాటు తాము నిర్దేశించిన పనులే చేయాలని ఆంక్షలు విధించింది. నిరుడు పలు జిల్లాల్లో వంద శాతానికి మించి పనులు జరగడాన్ని అనుమానించిన కేంద్ర ప్రభుత్వం... రాష్ట్రానికి ప్రత్యేక బృందాలను

## ఉపాధికి గండి

(మొదటిపేజీ తరువాయి)

కోట్ల పనిదినాలనే కేంద్రం మంజూరు చేసింది. నిరుడు 8 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా.. ఈసారి అందులో 1.5 కోట్లు తగ్గించింది. డిమాండ్ ఆధారంగా కాకుండా అవసరాల ప్రాతిపదికన పనులు చేపట్టాలంటూ రాష్ట్రానికి రాసిన లేఖలో కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

**నాలుగేళ్లుగా పెద్దఎత్తున పనులు**

ఉపాధి హామీ కింద నాలుగేళ్లుగా రాష్ట్రంలో పెద్దఎత్తున పనులు చేపట్టారు. కేంద్రం ఏటా 8 కోట్ల చొప్పున పనిదినాలు మంజూరు చేస్తుండగా.. వాటికన్నా ఎక్కువ పనులు జరుగుతున్నాయి. 202122లో 10 కోట్లు, 202223లో 10 కోట్లు, 202324లో 11 కోట్లు, 202425లో 12 కోట్ల పనిదినాలు పూర్తి చేశారు. ఈ ఏడాది మాత్రం పనిదినాలను కేంద్రం 6.5 కోట్లకే పరిమితం చేయడంతో పాటు తాము నిర్దేశించిన పనులే చేయాలని ఆంక్షలు విధించింది. నిరుడు పలు జిల్లాల్లో వంద శాతానికి మించి పనులు జరగడాన్ని అనుమానించిన కేంద్ర ప్రభుత్వం... రాష్ట్రానికి ప్రత్యేక బృందాలను పంపి క్షేత్రస్థాయి తనిఖీలు చేయించింది. పలుచోట్ల నిబంధనలకు విరుద్ధంగా పనులు చేశారని గుర్తించింది. ఈ నేపథ్యంలోనే పనిదినాలను తగ్గించినట్లు తెలుస్తోంది.

**రాష్ట్ర ప్రభుత్వ అసంతృప్తి**

పనిదినాలను కుదించడంతో పాటు పనులపై ఆంక్షలు విధించడంపై రాష్ట్ర ప్రభుత్వం అసంతృప్తితో ఉంది. రాష్ట్రంలో రహదారులు, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులకు ఉపాధి నిధులను వినియోగిస్తున్నారు. ఈసారి కొత్తగా చేపల కొలనుల నిర్మాణం చేపట్టింది. పనులను కుదిస్తే వాటన్నింటిపైనా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీల గుర్తింపునకు 100 రోజుల పాటు పనిచేసేవారిని రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటోంది. దీంతో పనులకు వస్తున్న కూలీలు పెరుగుతున్నారు. కొత్తగా జాబ్‌కార్డులు ఇవ్వాలంటూ పెద్దసంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పనిదినాలు పెంచాలంటూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క యోచిస్తున్నారు. మరోవైపు, కేంద్రం కేటాయింపులకు అనుగుణంగా జిల్లాలవారీగా చేపట్టే పనులపై రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కార్యాచరణ ప్రణాళిక విడుదల చేసింది. ఈ ఏడాది మహిళా శక్తి ఉపాధి భరోసా, పొలం బాటలు, ఫల వనాలు, వనమహోత్సవం, జల నిధి, గ్రామీణ పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టాలని నిర్ణయించింది. వేతనాలకు రూ.1,625 కోట్లు, మెటీరియల్ కంపోనెంట్‌కు రూ.1,083 కోట్ల మేర నిధులు మంజూరు చేస్తూ దస్త్రంపై మంత్రి సీతక్క సంతకం చేశారు.

## 18 నోటిఫికేషన్ల జారీకి ఏపీపీఎస్సీ సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

విడుదలకు సిద్ధమైంది. ఈ ఉద్యోగాల భర్తీకి గత జనవరిలోనే ప్రకటన ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినప్పటికీ, ఎస్సీ వర్గీకరణ దృష్ట్యా ఆలస్యమైంది. ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో 866 పోస్టుల భర్తీకి సంబంధించి 18 నోటిఫికేషన్లు ఏపీపీఎస్సీ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో అటవీ శాఖకు సంబంధించి 814 పోస్టులున్నాయి. అయితే, ఖాళీల వివరాలు పంపిన ప్రభుత్వ శాఖలు.. ఎస్సీ వర్గీకరణకు తగ్గట్లు రోస్టర్ పాయింట్లు ఖరారు చేయాల్సి ఉంది. ఈ కసరత్తు సత్వరమే చేపడితే నెల రోజుల్లో పూర్తిచేయొచ్చు. ఈ వివరాలు అందిన వెంటనే ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ల జారీకి చర్యలు తీసుకోనుంది.

## తదుపరి పోప్ ఎవరు?

(మొదటిపేజీ తరువాయి)

పోప్ మరణించగానే కొంత మందికి తప్ప అందరికీ వాటికన్ పదవులు పోతాయి.

**ఎవరు ఎన్నుకుంటారు?**

పోప్ సంతాప దినాల అనంతరం కార్డినళ్ల సమావేశం జరుగుతుంది. కొత్త పోప్‌ను 80 ఏళ్లలోపు వయసున్న కార్డినళ్లు ఎన్నుకుంటారు. నిబంధనల ప్రకారం.. వారిలోనూ 120 మందికే ఓటు హక్కు ఉంటుంది. కానీ ప్రస్తుతం 80 ఏళ్లలోపు వారు 135 మంది ఉన్నారు. పోప్ ఎన్నిక కోసం సమావేశం జరిగే సమయానికి ఈ కార్డినళ్ల సంఖ్యలో మార్పులు చోటుచేసుకోవచ్చు.

**ఎన్నిక ఎలా?**

పోప్ ఎన్నికకు పూర్తిగా రహస్య విధానంలో ఓటింగ్ జరుగుతుంది. సిస్టీన్ చాపెల్‌లో జరిగే ఓటింగ్‌లో పాల్గొనే ప్రతి కార్డినల్.. ఓటింగ్ సమయంలో చర్చించిన అంశాలను రహస్యంగా ఉంచుతానని ప్రమాణం చేయాల్సి ఉంటుంది. దీనిని ఉల్లంఘిస్తే బహిష్కరణ వేటు పడుతుంది. తొలిరోజు ఎవరికీ మూడింట రెండొంతుల మెజారిటీ రాకపోతే రోజువారీ నాలుగు రౌండ్ల చొప్పున ఎవరో ఒకరికి మెజారిటీ లభించే వరకు ఓటింగ్ జరుగుతుంది. ఈ ఎన్నికల ప్రక్రియకు మొత్తం 15 నుంచి 20 రోజుల సమయం పట్టొచ్చు. కాకపోతే పోప్ జాన్‌పాల్ 2 ఈ విధానంలో స్వల్ప మార్పు చేసినట్లు చెబుతారు. 'తొలి రోజు ఎన్నికలోనే మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. అదే 1012 రోజుల వరకూ మెజారిటీ రాకపోతే సాధారణ మెజారిటీని పరిగణనలోకి తీసుకోవాలి' అని ఆయన సూచించారు. ఎన్నికలో ఎవరూ విజయం సాధించకపోతే.. బ్యాలెట్ పత్రాలను నల్లటి పొగను విడుదల చేసే ప్రత్యేక రసాయనాలతో కాల్చేస్తారు. అలా కాకుండా తెల్లటి పొగ వెలువడితే పోప్ ఎన్నికైనట్లు సంకేతం. బయట ఉన్న వారికి ఎన్నిక ఫలితం తెలియజేయడం కోసం ఈ విధానం వినియోగిస్తారు.

## భూ భారతిలో 'ఈకేవైసీ' కష్టాలు

హైదరాబాద్: సాగు భూముల రిజిస్ట్రేషన్ పోర్టల్ భూ భారతిలో దరఖాస్తుల నిమిత్తం మీసేవ కేంద్రాలకు వెళ్తున్న రైతులకు 'ఈకేవైసీ' పూర్తికావడం లేదు. వారసత్వ బదిలీ, సమాచార సవరణ, తండ్రి పేరు, లింగం, భూ విస్తీర్ణంలో మార్పులు తదితర వాటికి దరఖాస్తు చేసే వారు ఫీజు చెల్లించాక ఈకేవైసీ అడుగుతోంది. ఈ ప్రక్రియలో 'ఎలక్ట్రానిక్ రూపంలో వినియోగదారుడు ఎవరు' అన్న వివరాలను బయోమెట్రిక్ ద్వారా సమర్పించాలి. కానీ, ఆన్‌లైన్‌లో ఆ ఐచ్ఛికం కనిపించడం లేదు. ధరణి పోర్టల్‌లోనూ ఈకేవైసీ ఉన్నా సదరు ఐచ్ఛికం తెరుచుకునేది. లాగిన్ అయితేనే.. కొత్త పోర్టల్లో లావాదేవీలకు సంబంధించి ఏదైనా సమాచారం తెలుసుకోవాలంటే రైతులు తప్పనిసరిగా లాగిన్ కావాల్సి వస్తోంది. పేరు, ఫోన్ నంబరు నమోదు చేసి ఓటీపీ పొందాలి. దీనిపై అవగాహన లేని రైతులు మీసేవ కేంద్రాలను సంప్రదిస్తున్నారు. అక్కడి నిర్వాహకులు కొంత రుసుము తీసుకొని వారి లాగిన్ ద్వారా కావాల్సిన సమాచారం తెలియజేస్తున్నారు. ధరణిలో లాగిన్ విధానంతోపాటు సాధారణ పద్ధతిలోనూ పోర్టల్‌ను తెరిచి చూసుకునే వీలుండేది. గ్రామాలు, కమతాల భూమి పటం కూడా ధరణి మాదిరిగా భూ భారతిలో తెరుచుకోవడం లేదు. జిల్లా, మండలం, గ్రామం, సర్వే నంబరు, ఖాతా తదితర వివరాలు నమోదు చేస్తే ఆ గ్రామ భూమిపటంలో వివరాలు కనిపించాల్సి ఉంటుంది. పైలట్ మండలాల్లో పరిశీలన పూర్తయ్యాక కొత్త పోర్టల్‌లో అన్ని సేవలు అందుబాటులోకి వస్తాయని రెవెన్యూవర్గాలు పేర్కొంటున్నాయి.



# బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయమూర్తులకు ఘన వీడ్కోలు సభ

**బోధన్ పట్టణం, ఏప్రిల్ 21, సమయం న్యూస్:** బోధన్ పట్టణంలోని న్యాయస్థాన సముదాయంలో బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా న్యాయమూర్తులకు వీడ్కోలు సభ నిర్వహించబడింది. ఇటీవల బదిలీ అయిన ఐదవ అదనపు న్యాయమూర్తి ఎస్. రవికుమార్, సీనియర్ సివిల్ జడ్జ్ దేవన్ అజయ్ కుమార్‌లను గౌరవిస్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు, న్యాయమూర్తులు బోధన్ కోర్టుకు అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. రాములు, ప్రధాన కార్యదర్శి కె. విద్యాసాగర్ ఆధ్వర్యంలో న్యాయమూర్తులకు ఘన సన్మానం జరగింది. ఈ కార్యక్రమంలో రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్, మొదటి శ్రేణి అదనపు న్యాయమూర్తి సాయి శివ, రెండవ తరగతి స్పెషల్ మెజిస్ట్రేట్ శేష తల్ప సాయి తదితరులు పాల్గొన్నారు. అలాగే బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వి.ఆర్. దేశాయ్, సంయుక్త కార్యదర్శి అప్సర్ పాష, కోశాధికారి కోటేశ్వరరావు, క్రీడా మరియు సాంస్కృతిక విభాగాధికారి డాక్టర్ సమ్మయ్య, గ్రంథాలయ కార్యదర్శి ఆరిపోద్ది, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మరియు అనేక మంది సభ్యులు హాజరయ్యారు. ఈ విధంగా, బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయమూర్తులకు విశేష గౌరవం తెలుపుతూ ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది.



# సిద్దా గౌడ్ మరణం బాధాకరం

**ఏప్రిల్ 21 తొగుట (సమయం న్యూస్):** మండలంలోని పెద్దమాసాన్ పల్లి కి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కోల కనకయ్య గౌడ్ తండ్రి సిద్ద గౌడ్ (70) ఈరోజు వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి ఆకస్మికంగా మృతి చెందడం చాలా బాధాకరమని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద మాసాన్ పల్లి లో ఆయన మృత దేహాన్ని దర్శించి నివాళి అర్పించారు.. కోల కనకయ్య ను పరామర్శించి ఓదార్చి, . సిద్ద గౌడ్ మరణం పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు... పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ లు కంది రాంరెడ్డి, అల్వాల రాజిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బోయిని శ్రీనివాస్, నాయకులు మధుసూదన్ రెడ్డి, నరేందర్ గౌడ్, రమేష్, నర్సింలు తదితరులు ఉన్నారు..



## తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెం.1 స్థానంలో నిలిపిన ఏకైక పార్టీ బిఆర్ఎస్, ఏకైక నాయకులు కేసీఆర్

**: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్. ఏప్రిల్ 21 సమయం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈనెల 27వ తేదిన వరంగల్ లో నిర్వహించే వేడుకల సన్నాహక సమావేశంలో భాగంగా ఈరోజు 125 గాజుల రామారం డివిజన్ యండమూరి ఎంక్లెవ్ నందు నిర్వహించిన నాయకుల, కార్యకర్తల సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ గారు మాట్లాడుతూ.... అభివృద్ధికి నోచుకోకుండా అడుగడుగునా వివక్షణకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని స్వరాష్ట్ర సాధన ద్వారానే అభివృద్ధి సాధ్యమని నమ్మి 2001 లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటుచేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెం.1 స్థాయిలో నిలిపిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ రాష్ట్రంగా మార్చిన నాయకులు మన అధినేత కేసీఆర్ గారు అని అన్నారు. ఇంతటి ఘనతను సాధించిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుండి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లి మన బలాన్ని చాటాలి. ఎందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లను నాయకులు కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ భారీ సంఖ్యలో తరలి వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, డివిజన్ ఉపాధ్యక్షులు ఇబ్రహీం ఖాన్, ప్రధాన కార్యదర్శి నవాబ్ భాయ్, యూత్ అధ్యక్షులు తెలంగాణ సాయి, నాయకులు ఇమ్రాన్ బేగ్, మూసా ఖాన్, మక్సూద్, సుంకరి చందు, చెట్ల వెంకటేష్, ఆంజనేయులు, దూలప్ప, దుర్గా, ఊర్మిళ, సాజిదా, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన సీతారామ ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాలు

* **ఎనిమిది శతాబ్దాల చరిత్ర గల రామాలయం**
* **కెసిఆర్ చొరవతో పునర్నిర్మాణం**
* **ఐదు రోజులపాటు కొనసాగనున్న బ్రహ్మోత్సవాలు**

గజ్వేల్, ఏప్రిల్ 21: గజ్వేల్ పట్టణంలోని ఎనిమిది వందల సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా ఓవైపు రామాలయంలో వైష్ణవ ఆచార్యుల, మరోవైపు శివాలయంలో శైవుల



మంత్రోచ్చారణల మధ్య పోటాపోటీగా పూజా కార్యక్రమాలు కొనసాగాయి. రామాలయంలో సుదర్శనాచార్యులు వైదిక నిర్వాహణలో ప్రధాన అర్చకులు బిటుకూరి శ్రీనివాసాచార్యులు, వరుణాచార్యులు వాసుదేవ పుణ్యాహవచనము, ధ్వజారోహణ, విశ్వక్సేనారాధన నిర్వహించగా, శివాలనార్చకులు మఠం వీర భద్రయ్య ఆధ్వర్యంలో వీరశైవులు ఉమామహేశ్వరునికి రుద్రాభిషేకము, భేరీ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శతాబ్దాలుగా ఒకే వేదికపై సీతారామ ఉమామహేశ్వర కళ్యాణాన్ని నిర్వహించడం ఇక్కడి సంప్రదాయం. శ్రీరామనవమి రోజు భద్రాచలంలో సీతారామ కళ్యాణం చూసి అక్కడి తలంబ్రాలను తీసుకువచ్చి 15 రోజుల తర్వాత గజ్వేల్ సీతారాముల కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. మంగళవారం రాత్రి కల్యాణోత్సవ నిర్వాహనకు అత్యంత ఘనంగా భక్త బృందం ఏర్పాట్లు చేస్తున్నారు. శతాబ్దాల చరిత్ర కలిగిన గజ్వేల్ రామాలయాన్ని ప్రజల కోరిక మేరకు గత మూడు సంవత్సరాల క్రితం అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రూ. 6 కోట్ల వ్యయంతో పూర్తి కృష్ణశిలతో నిర్మింప చేశారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

* **నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి**

వెల్దుర్తి ఏప్రిల్ 21, సమయం న్యూస్: ఈనెల 27న వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో జరుగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని నర్సాపూర్ నియోజకవర్గం శాసన సభ్యురాలు వాకిటి సునితా లక్ష్మారెడ్డి కోరారు. వెల్దుర్తి మండలం లోని బాలాజీ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన బి ఆర్ ఎస్ మండల ముఖ్య నాయకుల సమావేశంలో వరంగల్ సభ సందర్భంగా ఆదివారం చలో వరంగల్ కరపత్రాలను విడుదల చేసి గోడ ప్రతులను లను అంటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు . రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, ఆనేక హామీలతో అధికారం చేపట్టి 18 నెలలు గడిచినప్పటికి గ్యారంటీలు, హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరిట ప్రచారం చేసుకుంటున్నప్పటికి ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఆమె విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు వివరిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు ఈ మహాసభల్లో భవిష్యత్ కార్యక్రమాల కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ప్రతి గులాబీ కార్యకర్త ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజతోత్స వ సభలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.



ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వంచ భూపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు రమేష్ గౌడ్ ,వెల్దుర్తి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, మెదక్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్, నాయకులు తోట నరసింహులు, మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, యూత్ అధ్యక్షుడు చల్ల మహేష్ యాదవ్, రంగారెడ్డి, మైనార్టీ నాయకుడు ఖాజమైనుద్దీన్, పడిగె నరసింహులు, శ్రీనివాస్ గౌడ్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# "చలో వరంగల్" బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్.ఏప్రిల్ 21 సమయం న్యూస్ : ఈరోజు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో ఉద్యమ నాయకులు, జీడిమెట్ల డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన "ఛలో వరంగల్" బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల గోడ పత్రికను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూ.... అడుగడుగునా



వివక్షకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని స్వరాష్ట్ర సాధనతో బంగారు మయంగా మార్చిన ఘనత బిఆర్ఎస్ అధినేత, పెద్దలు కేసీఆర్ గారికి, బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. అత్యంత ఘనంగా ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే ఈ రజతోత్సవ వేడుకలకు జీడిమెట్ల డివిజన్ నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లేలా అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల డివిజన్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, అనిల్, పులి మహేష్, నిజాంపేట్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు, మాజీ డిప్యూటి మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు మురళీ యాదవ్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ బహిరంగ సభ కు మద్దతు తెలిపిన విశ్వబ్రాహ్మణులు

**అంబర్ పేట, ఏప్రిల్, 21:(సమయం న్యూస్) :** అంబర్ పేట్ డివిజన్ కు చెందిన విశ్వబ్రాహ్మణ సమైక్య సంఘం నాయకులు ఈరోజు అంబర్ పెట్ డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ కార్యాలయంలో కలుసుకొని ఈ నెల 27న బిఆర్ఎస్ పార్టీ వరంగల్ లో నిర్వహించనున్న రజతోత్సవ సభకు వారి మద్దతును తెలియజేసి,పెద్ద ఎత్తున అంబర్ పెట్ డివిజన్ విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులందరూ కూడా సభకి పెద్ద ఎత్తున తరలివస్తామని తెలియజేశారు. వచ్చే నెల 7వ తేదీన శ్రీ విశ్వ బ్రాహ్మణ సమైక్య సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి వారి 332వ ఆరాధన మహోత్సవం కి ముఖ్య అతిథిగా రావాల్సిందిగా అంబర్ పెట్ కార్పొరేటర్ ను ఆహ్వానించిన విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పెంటమ్ చారి, నరేందర్ చారి,లక్ష్మణ్ చారి, అశోక్ చారి,శ్రీకాంత్ చారి, ముకుందా చారి, బాలకృష్ణ చారి, నరేందర్ చారి, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయండి

* **జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ ఏప్రిల్ 21, సమయం న్యూస్ :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారుల ను ఆదేశించారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంతో కలిసి పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకుంటున్న అవుదుర్తి కళ్యాణి, అవుదుర్తి కళ, కనుకుంట్ల మహితతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మంజూరైన ఇండ్ల



నిర్మాణం వేగవంతం చేయాలనీ అన్నారు. 100 శాతం ఇండ్లు స్లాబ్ లెవెల్ కి చేరేలా లబ్దిదారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. రెండవ దఫా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని, అత్యంత పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఇసుక సరఫరా అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనుపమ, ఎంపిడిఓ రాము, ఇతర అధికారులు ఉన్నారు.

* **ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన**

గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. కొనుగోలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. తేమయంత్రం పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం నిర్దిష్ట తేమ శాతానికి చేరుకోగానే కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు పూర్తయిన రైతులకు చెల్లింపులు జరిగేలా ఆన్లైన్లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

## సంపాదకీయం

# ప్రజా సమస్యలపై పోరాడేదెవరు ...?

దేశంలో సమస్య ఏదైనా ఉద్యమించాల్సిన అసవరం ఏర్పడింది. ఆయా వర్గాలు తమ అవస్థలను తెలియ చేసేందుకు ఎక్కడికక్కడ ఉద్యమ రూపంలో ప్రభుత్వాలకు తెలియచేయాల్సి ఉంటుంది. ఎందుకంటే పార్లమెంట్, అసెంబ్లీలు అధికార పార్టీ, విపక్షాల సొంత ఎజెండాలతో నడుస్తున్నాయి. కేంద్రంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో పాటు, ఆయా రాష్ట్రాల్లో పాలక,ప్రతిపక్షాలు కూడా సొంత ఎజెండానే అనుసరి స్తున్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన జరగడం లేదు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై అందరిదీ ఒకటేదారి. ఈ క్రమంలో జాతీయస్థాయి ఉద్యమం చేస్తేనే విపక్షాలను ప్రజలు నమ్ముతారు. అలాగే ఆయా రాష్ట్రాల్లో ప్రజారంజక పాలన అందిస్తేనే ఇది సాకారం అవుతుంది. తమ రాష్ట్రాల్లో నిరంకుశంగా వ్యవహరిస్తూ వస్తున్న ప్రాంతీయ పార్టీలు కేంద్రంపై యుద్ధానికి కదిలినా ప్రజలు నమ్మరని గుర్తించాలి. ఇడి కేసులపై ధర్నాలు చేస్తున్న కాంగ్రెస్ కూడా అసలు ప్రజా సమస్యలపై పోరాటం చేయడం లేదు. కేవలం తన రాజకీయ లబ్ధికి అవసరమైన విషయాలపైనే పోరాటాలను, విమర్శలను ఎంచుకుంటోంది. అయితే ఇవన్నీ పక్కన పెట్టి ఉద్యమం చేయడానికి అడపాదడపా లెఫ్ట్ పార్టీలు రంగంలోకి దిగుతున్నా..వాటి బలం చాలడం లేదు. ఇప్పటికే లెఫ్ట్ పార్టీలతో పాటు, దాని అనుబంధ సంస్థలు,కార్మిక సంఘాలు వివిధరూపాల్లో పోరాటాలు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లో సమస్యలను ఆధారం చేసుకుని ఉద్యమిస్తున్నాయి. ఈ దశలో ఇక ఉమ్మడిగా పోరు చేయడానికి అన్ని పార్టీలను కలుపుకుని పోవడానికి సిద్ధం కావాలి. అయితే ఆయా రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితుల కారణంగా కొంత వెనకడుగు తప్పడం లేదు. బెంగాల్లో మమతపై పోరాటం చేస్తున్న లెఫ్ట్ పార్టీలకు కాంగ్రెస్‌తో కలసిపోరాడలేక పోతున్నాయి. కేరళలో కూడా అలాంటి పరిస్థితులే ఉన్నాయి. అయితే స్థూలంగా స్థానిక సమస్యలపై పోరాటాలు చేసేలా ఆయా రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవడం అసవరమని అన్ని పార్టీలు గుర్తించాలి. అయితే ఆయా పార్టీల్లో ఉన్న అనైతకృతను క్యాష్ చేసుకోవాలని బిజెపి ఊస్తోంది. విపక్ష పార్టీలు పాలిస్తున్నా రాష్ట్రాల్లో నేతల అవినీతిపై కూడా బిజెపి కాచుకుని కూచుంది. ఇవన్నీ కూడా బిజెపికి కలసివచ్చేలా ఉన్నాయి. అయితే సమస్యల ఆధారంగా పోరాడాలని వివిధ పార్టీలు ముందుకు వస్తే ప్రజల మద్దతు తప్పకుండా లభిస్తుంది. ప్రధానంగా రైతాంగ, కార్మిక సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం దేశంలో ఏర్పడిరది. ఎందుకంటే పెట్రో, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలు వంటివాటిపై పోరాడాల్సిన అసవరం నిరంతరంగా ఉంది. ఉత్తరాదిలో పది రాష్ట్రాల్లో రైతులు ఆందోళనకు దిగి కేంద్రానికి ముచ్చెమటలు పట్టించారు. గతంలో తమిళనాడు రైతులు కూడా ఢల్లీ వేదికగా ఆందోళను దిగారు. అయితే రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రం విఫలమయ్యింది. సాగుచట్టాలను వెనక్కి తీసుకున్నా రైతు సంక్షేమానికి ఒక్క గట్టి నిర్ణయం కూడా తీసుకోలేదు. దీనిని ఆసరగా చేసుకుని రైతులను కలుపుకుని ఉద్యమించేందుకు రాజకీయ పార్టీలు ముందుకు వస్తున్నా..వారిలో నిజాయితీ కానరావడం లేదు. మోడీ పదేళ్ల పాలనలో దేశంలోని సామాన్య ప్రజల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితులు దిగజారాయి. దేశంలో 50 శాతంపైబడి ప్రజానీకం వ్యవసాయంపై ఆధారపడుతున్నారు. అలాంటి వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడిరది. రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని ప్రధాని మోడీ హామీలు అటకెక్కాయి. దేశంలో 42 శాతం రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అంటున్నారు. గత పదేళ్ల యూపిఎ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా అమలు చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకు పోయిందన్న ఇమర్శలను రాజకీయ పార్టీలు పట్టించుకోవడం లేదు. దేశంలో రైతుల వద్ద భూములను వివిధ పరిశ్రమల అవసరాల కోసం బలవంతంగా లాక్కొంటున్న తీరును ఎండగట్టాల్సి ఉంది. దేశంలోని 80 శాతం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులున్నారు. ప్రజాస్వామ్య హక్కులపై దాడి కొనసాగుతోంది. ప్రజలను కుల, మత ప్రాతిపదికన విభజిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. కులగణన కూడా కేవలం రాజకీయ లబ్ది కోసం తప్ప మరోటి కాదు. నిరుద్యోగం పెరిగింది. ఉన్న ఉద్యోగాలు ఊడి పోతున్నాయి. విద్యా, వైద్యం, ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటీకరణ బలంగా నాటుకుంది. కార్పొరేట్ శక్తుల ప్రభావం ప్రభుత్వ పాలనలోకి చొచ్చుకొచ్చేందుకు తలుపులు తెరిచారు. మేక్ ఇన్ ఇండియా నినాదంలో పస లేదు. ఉన్న పరిశ్రమలే మూత పడుతున్నాయి. మొత్తంగా దేశంలో ప్రజలందరూ సమస్యలను ఎదుర్కొంటున్నారు. సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ప్రజలు గుర్తించారు. ఈ మేరకు దగాపడ్డ వర్గాలను కలుపుకుని ఉద్యమించేందుకు ఉద్యుక్తులు కావాల్సి ఉంది. ప్రజలే తమ సమస్యలను ఎజెండాగా చేయాలి. ఆయా రంగాల్లో ఉన్న వారిని గుర్తించి సమస్యలపై జాతీయస్థాయి పోరాటాలు ఉధృతం చేయాలి. ఇందుకు కలసివచ్చే రాజకీయ పార్టీలను కూడా కలపుకుని పోవాలి. ట్రంప్ సుంకాలు, ఉక్రెయిన్ యుద్ధం ఆర్థిక వ్యవస్థమీద తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆర్థివేత్తలు అంటున్నారు. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి పరిస్థితికి అద్దం పడుతోంది. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారుల మీదకు నెడుతున్నారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. నిరుద్యోగం మరింత పెరుగుతోంది. పెరిగిన ధరల వలన కొనుగోలు శక్తి తగ్గుతోంది. పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించకపోవడం వలన రవాణాఛార్జీలు పెరిగి ధరలు అమాంతంగా పెరిగి పోతున్నాయి. విపక్షాలు ఇప్పుడు ఈ సమస్యలపై దృష్టి సారించాలి.

# పబ్బ మహేష్ గుప్తా చేసే సేవలను చూసి ఓర్వలేక పోతున్న కాంగ్రెస్ నాయకులు

* **మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్.**

**శివ్వంపేట ఏప్రిల్ 21 (సమయం న్యూస్):** గత పదేండ్ల కెసిఆర్ హయాంలో మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే సునీతారెడ్డి సహకారంతో మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త మండలంలో, మండల కేంద్రమైన శివ్వంపేటలో చేసిన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కనిపించడం లేదా అని మండిపడ్డారు. సోమవారం శివ్వంపేటలో జరిగిన విలేఖరుల సమావేశంలో రమణ గౌడ్ మాట్లాడుతూ శివ్వంపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నవీన్ గుప్తా తాజా మాజీ జెడ్పిటిసి పై చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నానని రమణ గౌడ్ పొద్దున లేచింది మొదలు తన స్వంతంగా ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో ముందుండేదే మహేష్ గుప్త అని అన్నారు.మాజీ జడ్పీటీసీ తన స్వంతంగా మండలంలోని గ్రామాలు, గిరిజన తండాలలో 55 మంచినీటి



బోర్లు,30 పైగా గ్రామాలకు ఎల్ఈడీ లైట్లు,4 వేల మంది ఆపద, సంపదలో పేదింటి కుటుంబాలకు ఆర్థిక సహాయం, నూతనంగా నిర్మిస్తున్న దేవాలయాలు, జాతరలు, పాఠశాలలో విద్యార్థులకు సహకారం అందించే గుణం మహేష్ గుప్తదే అన్నారు. శివ్వంపేట ప్రధాన రహదారిపై డివైడర్, బట్టర్ ఫ్లై లైట్లు, ఆధునిక అద్దాల బస్టాండ్, గ్రామంలో 8 మంచినీటి బోర్లు వేసి గ్రామ ప్రజల సమస్యలు తీర్చిన నాయకుడు మహేష్ గుప్త అని అన్నారు.చిల్రన్ పార్క్, వందలాది మందికి ఉపాధీ కల్పిస్తున్న మార్కెట్ యార్డ్, గ్రామంలో 90 శాతం సీసీ రోడ్లు మాజీ జడ్పీటీసీ హయాంలో వేసినవేనని ఆయన తెలిపారు. తన తాత దివంగత పబ్బ అంజయ్య హయాంలో నుండే గుడులు, గోపురాలు కట్టినట్లుగానే మాజీ జడ్పీటీసీ హయాంలో నూతనంగా కట్ట మైసమ్మ దేవాలయం, బగలాముఖీ అమ్మవారి శక్తిపీఠం నిర్మాణం కావడంతో శివ్వంపేట గ్రామం పేరు చరిత్రపుటల్లోకి చేరిందని ఆయన గుర్తు చేశారు. కరోనా సమయంలో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రతి ఇల్లిళ్లు తిరిగి మహేష్ గుప్త కరోనా టెస్టులు చేపిస్తే, కరోనాలో కాంగ్రెస్ నాయకుల ముఖాలే కనిపించలేదని ఆయన మండిపడ్డారు. కెసిఆర్ హయాంలో కట్టిన పాఠశాలకే రంగులేయించి అదేదో అందంగా చేశామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటని ఆయన అన్నారు. పోలీస్ స్టేషన్ లో పైరవిలు చేసి పిఫ్టీ, పిఫ్టీ తీసుకునే అలవాటు మాజీ జడ్పీటీసీ లేదని ఆయన కీతాబునిచ్చారు. గుండా స్వామి పెద్ద భూస్వామి కాదని, కాయకష్టం చేసుకునేటోని దగ్గర డబ్బులు తీసుకునే చిల్లర గుణం పబ్బ మహేష్ గుప్తది కాదని, పది మందికి తన స్వంతంగా ఆదుకోవడమే తప్ప దోచుకోవడం ఆయనకు తెల్వదని, పెద్దోళ్లను విమర్శిస్తే పెద్దోళ్ళు కారని,అధికారం ఉంది కదని ఏది మాట్లాడితే అది నడుస్తదనుకుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకుడు నవీన్ గుప్తా కార్యకర్తలు తీవ్ర పరిణామాలను ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్ ముదిరాజ్ గ్రామకమిటీ అధ్యక్షులు లక్ష్మీనర్సయ్య, కొండల్,బాసంపల్లి రామగౌడ్,పైనం యాదగిరి, పోచగౌడ్,లక్ష్మీనారాయణ, సుదర్శన్ గౌడ్, పంబళ్ల సంతోష్,గుండ స్వామి, ముద్దగల్ల రాజు, హరీష్ అజయ్. రుస్తుంపేట నవీన్ సాయి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ భూ సమస్యలకు భూభారతితో మోక్షం

* **కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ**
* **30 రోజుల్లో మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం**
* **రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**
* **చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం**

**కరీంనగర్ ఏప్రిల్ 21 సమయం న్యూస్ :** ధరణి కారణంగా యేండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రైతు భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా మోక్షం కలగనుందని కరీంనగర్ జిల్లా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. సోమవారం కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలోని స్థానిక ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఏ తప్పూ చేయకుండానే రైతులను, అధికారులను ధరణి దోషులుగా నిలబెట్టిందని పేర్కొన్నారు. ధరణి చట్టంలోని లోపాలు రైతులు, అధికారుల మధ్య గొడవలు సృష్టించేలా చేశాయని, రైతులను ఆత్మహత్యల కు ఉసిగొల్పాయని అన్నారు. రైతుల పాలిట శాపంగా మారిన ధరణిని తొలగిస్తామని ఎన్నికలకు ముందు తమ పార్టీ మాట ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఎంతోమంది మేధా వులు, రాజకీయ నాయకులు, రైతు సంఘాల నాయకులు, అధికా రులతో చర్చించి మెరుగైన ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించేం దుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని తెలిపారు. వారి సూచనలు, సలహాలు మేరకు భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వివరించారు. ఈ చట్టం ద్వారా పేరుకుపోయిన భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని



అన్నారు. భూభారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ ఉండడం ద్వారా రైతులు అన్ని స్థాయిల్లో ఉన్న అధికారులకు అప్పీలు చేసుకోవచ్చని అన్నారు. కోర్టుల చుట్టూ తిరగాల్సిన పనిలేదని చెప్పారు. వారసత్వ భూముల మ్యూటేషన్ కు ఈ చట్టంలో సత్వర పరిష్కారం లభిస్తుందని అన్నారు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.72 వేల కోట్ల రుణమాఫీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తమ ప్రభుత్వం సుమారు రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసి, దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఆరు నెలల క్రితం ప్రభుత్వం అధికారాలను విభజించడం వల్ల ప్రస్తుతం 2300 దరఖాస్తులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయని, వీటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం భూ సమస్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని తెలిపారు. రెండింతల అప్పిలు వ్యవస్థతో రైతులు, ప్రజలు భూ సమస్యలపై కోర్టు వరకు వెళ్లవలసిన అవసరం దాదాపు ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, తహసిల్దార్ అనుపమ, ఎంపీడీవో రాము పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికీ జీవన నైపుణ్యం తప్పనిసరి

* **వచ్చే విద్యా సంవత్సరం అన్ని పాఠశాలల్లో "లైఫ్ స్కిల్స్"**
* **జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ ఏప్రిల్ 21 సమయం న్యూస్ : ప్రతి విద్యార్థికి జీవన నైపుణ్యం తప్పనిసరి అని, అప్పుడే వారు భవిష్యత్తులో వివిధ రంగాల్లో రాణించగలరని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పాఠశాలల్లో చేపట్టిన "జీవన నైపుణ్యం సవాళ్లు స్థిరత్వం" కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సర్టిఫికెట్ ప్రదానం చేశారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎంపిక చేసిన పాఠశాలల్లో జీవన నైపుణ్యంపై వివిధ కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. ఇందులో భాగంగా పాఠశాలలో విద్యార్థులతో విటమిన్ గార్డెన్



ఏర్పాటుచేసి, ఉత్పత్తిని వారి చేతే మార్కెటింగ్ చేయించామని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నేల రకం, విత్తన శుద్ధి, ఎరువులు, పంట రకాలు, కొలతలు అమ్మకంలో మెళకువలు, అకౌంటింగ్, బుక్ కీపింగ్ వంటి అనేక భిన్నమైన అంశాలను విద్యార్థులు నేర్చుకున్నారని తెలిపారు. గణితము, సైన్స్ టీచర్లను ఇందులో భాగస్వామ్యం చేసామని, చదువుకున్న అంశాలను ప్రయోగాత్మకంగా నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు నైపుణ్యం సాధించగలరని వివరించారు. ఈ జీవన నైపుణ్యంలోని సవాళ్లు భవిష్యత్తులో వారికి మంచి మార్గాన్ని చూపుతాయని, వివిధ రంగాల్లో రాణిస్తారని అన్నారు. లాభ నష్టాలను, ఉపాధి మార్గాలను వారు ఎంచుకునే నైపుణ్యాన్ని సాధిస్తా రని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో అన్ని స్కూళ్లలోనూ లైఫ్ స్కిల్స్ కార్యక్రమాన్ని ప్రవేశపెడతామని పేర్కొన్నారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ ఈ ఏడాది ఎంపిక చేసిన కొన్ని పాఠశాలల్లో లైఫ్ స్కిల్ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు విజయాన్ని సాధించాలని అన్నారు. రానున్న విద్యా సంవత్సరంలోనూ ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తామని, విద్యార్థులు మరిన్ని మెళకువలు నేర్చుకోవాలని ఆకాంక్షించారు. సహజసిద్ధమైన ఎరువుల తయారీ, వర్మీ కంపోస్ట్ ని కూడా వచ్చే ఏడాది ప్రారంభిస్తామని తెలిపారు. పాఠశాలలో నేర్చుకున్న అంశాలను ప్రయోగాత్మకంగా తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జన్య ఫౌండేషన్ చైర్మన్ సురేందర్, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అక్రమంగా నిర్మిస్తున్న చర్చి పనులను ఆపండి

- **మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్లకు వినతి పత్రం అందజేత**

**జిన్నారం, ఏప్రిల్ 21, సమయం న్యూస్:** సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోనీ దాచారం కాలనీలో వారికి కేటాయించిన స్థలంలో కాకుండా ప్రభుత్వ స్థలంలో చర్చిని నిర్మిస్తున్నారని, తక్షణం ఆ పనులను ఆపివేయాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. సోమవారం దాచారం కాలనీవాసులు, హిందూ పరిరక్షణ సమితి, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ జైత్రామ్ నాయక్, జిన్నారం తహసీల్దార్ బిక్షపతి లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందూ పరిరక్షణ సమితి, విశ్వహిందూ పరిషత్ సభ్యులు మాట్లాడుతూ చర్చికి కేటాయించిన స్థలంలో కన్నా పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించి చర్చి నిర్మాణ పనులు చేస్తున్నారని, తక్షణం ఆ పనులను ఆపి వేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.



# అంగన్వాడీ ఆయాల నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే నిమ్మక







పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈమధ్య విడుదలైన నోటిఫికేషన్ ద్వారా నియమింపబడిన అంగన్వాడీ ఆయాలకు నియామకపత్రాలు అందజేసిన గౌరవ పాలకొండ శాసనసభ్యులు శ్రీ నిమ్మక జయకృష్ణ గారు. ఈ దిగువ పేర్కొన్న వారు నియామకపత్రాలు అందుకున్నారు.

1. పాలకొండ నగర పంచాయితీ దేవాంగులవీధి అంగన్వాడీ కేంద్రం :: ఎర్ర ఊర్వశి గారు
2. భామిని మండలం గురండి బి అంగన్వాడీ కేంద్రం : తొలాపు కాంచన
3. భామిని మండలం లివిరి అంగన్వాడీ కేంద్రం : మీల భారతమ్మ

నియామకపాత్రాలు అందుకున్న అంగన్వాడీ అయాలను బాలింతలకు, చిన్నపిల్లలకు నిస్వార్ధ సేవలను అందించాలని, పోషక ఆహార పదార్థాలను సకాలంలో అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కర్నేన అప్పలనాయుడు గారు, పల్లా కొండబాబు గారు, గంట సంతోష్ గారు, భూపతి ఆనంద్ గారు, లివిరి రాజు గారు, మరియు పాలకొండ నియోజకవర్గ కూటమి నాయకులు పాల్గున్నారు.



## ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు అంటుకొని గడ్డి ట్రాక్టర్ దగ్ధం

వెల్దుర్తి ఏప్రిల్ 21, సమయం న్యూస్ : వెల్దుర్తి మండలం ఉప్పలింగాపూర్ గ్రామ శివారులో ఉప్పు లింగాపూర్ నుండి వెల్దుర్తి వైపు గడ్డి లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు ఆనుకొని పెద్ద మంటలు చెలరేగాయి . ఈ సంఘటనను గమనించిన అక్కడే ఉన్న గ్రామస్తులు జెసిపి సహాయంతో ట్రాక్టర్ లో ఉన్న గడ్డిని తీసివేయడంతో పెద్ద పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. వెంటనే అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తిగా అదుపు చేశారు . టాక్టర్ యజమాని సుమారు లక్ష రూపాయలపైనే ఆర్థిక నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

* 61 దరఖాస్తుల స్వీకరణ
* జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ ఏప్రిల్ 21 (సమయం న్యూస్): సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధరణి సమస్యలు 25 పింఛన్లు 04, ఇందిరమ్మ ఇండ్లు 03, ఇతర సమస్యలు 29 మొత్తం 61 దరఖాస్తులు స్వీకరించడమైనది అని తెలిపారు. జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులు... ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయాలి

- **ఇంపాక్ట్ జిల్లా ఇన్చార్జి కొంకే రాజేశ్వర్**
- **మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దు : జిన్నారం ఎస్సై నాగలక్ష్మి**

**జిన్నారం, ఏప్రిల్ 21, సమయం న్యూస్ :** జిన్నారంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాలలో సోమవారం పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా "చెలిమి" సోషియో ఎమోషనల్ వెల్ బోయింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ జిల్లా ఇంచార్జ్ కొంకే రాజేశ్వర్, స్థానిక ఎస్సై నాగలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని, ఎప్పుడూ మనోధైర్యాన్ని కోల్పోవద్దని అన్నారు. విద్యార్థులు చిన్న చిన్న విషయాలకు డిప్రెషన్ లోకి వెళ్లి ఆత్మహత్యలు చేసుకోవద్దాన్నారు. ఏదైనా సమస్య వస్తే ఉపాధ్యాయుల దృష్టికి, తల్లిదండ్రుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంత పెద్ద సమస్య అయినా దానికి పరిష్కారం ఉంటుందని వారు సూచించారు. విద్యార్థులు మనోధైర్యంతో ముం దుకు వెళితే ఎన్నో విజయాలు సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాల జోలికి వెళ్ళొద్దని వివరించారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, కొన్న పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ట్రైనర్ ఉదయ్, ప్రిన్సిపల్ వెంకటనారాయణ, ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మక ప్రధానమంత్రి అవార్డును అందుకున్న సాంఘీక సంక్షేమ

# గురుకుల సొసైటీ సెక్రటరీ ప్రసన్న వెంకటేష్




అమరావతి ఏప్రిల్21 (సమయం న్యూస్) : దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రధానమంత్రి అవార్డు (2023) ను APSWREIS సెక్రటరీ వి. ప్రసన్న వెంకటేష్ నేడు డిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో అందుకున్నారు. సోమవారం నాడు 17వ సివిల్ సర్వీస్ డే సంధర్భంగా డిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో వికసిత్ భారత్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రధాని హాజరయ్యారు. ఈ సంధర్భంగా పరిపాలనలో ఉత్తమ పనితీరు కనబరిచిన పలువురు ఐఏయస్ అధికారులకు ఈ అవార్డును కేంద్ర ప్రభుత్వం అందించింది. ప్రసన్న వెంకటేష్ జనవరి 2022 నుంచి జూలై 2024 వరకు ఏలూరు జిల్లాకు తొలి కలెకర్ట్ గా పనిచేసిన సమయంలో ఆయన ప్రజలకు అందించిన సేవలకు గాను ప్రభుత్వం ఈ అవార్డు అందజేసింది. ఆయన ఏలూరు జిల్లా కలెక్టర్ గా పనిచేసిన సమయంలో ప్రభుత్వ పథకాలను విస్సతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల అమలులో భాగంగా మహిళలు, బాలికల్లో రక్తహీనత నివారణకు కృషి చేశారు. సామాజిక బాధ్యత చొరవ కింద జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో 'అక్షజ' అనే కార్యక్రమంతో గర్భిణీలు, ప్రసూతి మహిళల ఆరోగ్య సంరక్షణకు పాటుపడ్డారు. ఈ విధంగా, జిల్లాలో సుపరిపాలన అందించడం ద్వారా ఈ అవార్డుకు ఎంపికైన దేశంలోని 10 జిల్లాల కలెక్టర్లలో ప్రసన్న వెంకటేష్ ఒకరు. ఈ సంధర్భంగా అవార్డు అందజేసిన కేంద్ర ప్రభుత్వానికి ప్రసన్న వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిచేందుకు ప్రజా సేవకునిగా శక్తివంచన లేకుండా తాను కృషి చేస్తానన్నారు.

# పవన్ ఇలాకా పిఠాపురం లో అమానుషం, దళ్లితుల గ్రామ బహిష్కరణ



ఏ పీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పిఠాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఘన విజయం సాధించారు. పిఠాపురం నియోజకవర్గం ప్రస్తుతం కాకినాడ జిల్లాలో ఉంది. అయితే తాజాగా పిఠాపురం నియోజకవర్గంలో దళితుల గ్రామ బహిష్కరణ అంశం కలకలం రేపుతోంది. సాక్షాత్తు పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలో ఇలాంటి చర్యలు ఏంటని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దళితుల గ్రామ బహిష్కరణ అంశంపై తక్షణం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు ఈ ఘటనపై కాకినాడ జిల్లా అధికారులు విచారణ చేపట్టారు. పిఠాపురం నియోజకవర్గంలోని మల్లం గ్రామంలో దారుణమైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఆ గ్రామంలోని అగ్రవర్ణాలకు చెందిన కుటుంబాలు.. దళితులను గ్రామం నుంచి బహిష్కరించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు కావస్తున్నా.. ఇలాంటి చర్యలు ఏంటని స్థానిక గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు.

**ఏం జరిగింది..?**

ఈనెల 16న మల్లాం గ్రామానికి చెందిన జల్లిబాబు ఇంట్లో కరెంట్ పని చేస్తూ ప్రమాదవశాత్తు అదే గ్రామానికి చెందిన పల్లపు సురేశ్ అనే దళితుడు మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబసభ్యులు, దళితులు బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ ధర్నా చేశారు. నష్టపరిహారం కింద రూ. 2.75 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో ఆగ్రహించిన అగ్రవర్ణాల కుటుంబాలు.. దళితులను గ్రామం నుంచి బహిష్కరించారు. దళితులు వస్తువులు అమ్ముకోకుండా హుకుం జారీ చేశారు. గ్రామంలో ఓ వర్గానికి చెందిన వారికి హోటళ్లలో టీ, కాఫీ, టిఫిన్ ఇవ్వొద్దని, నిత్యావసరాలు విక్రయించొద్దని ఆంక్షలు విధించారు. ఆదేశాలు అతిక్రమిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరికలు జారీ చేశారు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ వివాదం తారాస్థాయికి చేరడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. ఈ మేరకు పిఠాపురం సీఐ జి శ్రీనివాస్ ఇరు వర్గాలను శాంతింపజేశారు. ఆర్డీఓ మల్లిబాబు వచ్చి ఇరు వర్గాల మధ్య సయోధ్య కుదిర్చినట్లు తెలిసింది.



## గగన్ మహల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అభినందనీయం

* **ఆసుపత్రికి కావలసిన పరికరాలకై ప్రతిపాదనలు పంపండి**
* **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

హైదరాబాద్ ఏప్రిల్ 21( సమయం న్యూస్) : పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు బాగున్నాయని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వైద్యులను, సిబ్బందిని అభినందించారు. సోమవారం దోమలగూడ గగన్ మహల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సేవల కోసం ఆసుపత్రికి వచ్చిన గర్భిణీలతో ఆస్పత్రిలో అందిస్తున్న వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు రోగులకు త్రాగునీరు తగినన్ని అందుబాటులో ఉంచాలని సూచించారు. లేబరేటరీని సందర్శించి ప్రభుత్వం వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నారా అని పరిశీలించారు. ప్రసవగది, ఐపి వార్డును, స్కానింగ్ రూమ్ ను పరిశీలించి అనవసరంగా ఉన్న వస్తువులను తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఆసుపత్రిలో తగినన్ని మందులు ఉన్నాయా ఏమైనా షార్ట్ ఫాల్ ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో వైద్య సేవలు బాగున్నాయని, ఇలానే కొనసాగించాలని అన్నారు. ఆసుపత్రి కావలసిన పరికరాలను ప్రాధాన్యత క్రమంలో ప్రతిపాదనలు పంపాలని వైద్యాధికారిని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయమాలిని, మెడికల్ ఆఫీసర్, డాక్టర్ రాజ్య లక్ష్మి, తహసిల్దార్ సంధ్య రాణి, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితుని కుటుంబానికి ఆపన్న హస్తం

జిన్నారం,ఏప్రిల్ 21, సమయం న్యూస్ : జిన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దమ్మ గూడెం గ్రామానికి చెందిన గుర్రాల నరేష్ యాదవ్ ఇటీవల గుండెపోటుతో మరణించాడు. మిత్రుని మరణంతో 200304 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు గుర్రాల నరేష్ యాదవ్ కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. నరేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

## ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తుల స్వీకరణ

* **టాస్క్ ఆర్సి మేనేజర్ జి సాయికుమార్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 సమయం న్యూస్: ఉపాధి సామర్థ్యాన్ని పెంచే నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ఉచితంగా అందించడం జరుగుతుందని, అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ డిపార్ట్మెంట్ (టాస్క్) ఆర్సి మేనేజర్ జి సాయికుమార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. 30 రోజుల పాటు అర్హత గల యువతకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలను అందించి, వారి ఉపాధి అవకాశాలను పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి జావా, పైథాన్, ఆప్టిట్యూడ్ రీజనింగ్ (ఏ అండ్ ఆర్), ఇంటర్వ్యూ నైపుణ్యాలలో శిక్షణ అందించడం జరుగుతుందని, అభ్యర్థుల వయస్సు 18 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండాలని, డిగ్రీ, డిప్లొమా, బి టెక్ పూర్తి చేసి ఉండాలని సూచించారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

*** జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 సమయం న్యూస్: ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి నుండి దరఖాస్తులు స్వీకరించారు. భీమిని మండలం చిన్నగుడిపేట గ్రామానికి చెందిన రెడ్డి స్వామి తన భూవివాదం విషయంలో తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం నంనూర్ గ్రామానికి చెందిన ఆత్మకూరి అనూష



తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తీకి చెందిన ఎండి. అప్సర్ ఖాన్ బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ భూములను అక్రమంగా విక్రయించడంతో పాటు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం పెద్దనపల్లి గ్రామానికి చెందిన కొక్కర లక్ష్మి తాను గతంలో కొనుగోలు చేసిన భూమి నుండి జాతీయ రహదారి విస్తరణలో కొంత భూమి పోయిందని, మిగిలిన భూమికి పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం ర్యాలీ గ్రామానికి చెందిన బియ్యాల శంకర్ తనకు గ్రామ శివారులో గల భూమికి సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండల కేంద్రానికి చెందిన ఎస్ అంజయ్య తనకు గ్రామ శివారులో భూమి ఉందని, ఇట్టి భూమి నిషేధిత జాబితాలో చేర్చబడిందని, సవరించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణంలోని విద్యానగర్ కు చెందిన ఆవుల నిర్మల తన తండ్రికి హాజీపూర్ మండలం వేంపల్లి శివారులో లావుని పట్టా భూమి ఉందని, ఆన్లైన్ రికార్డులలో ఇతరుల వివరాలు చూపుతున్నాయని, ఈ విషయంపై విచారించి తన తండ్రి మరణించినందున ఇట్టి భూమిని తన పేరిట విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ యాప్ ద్వారా ఉత్పత్తి ప్రామాణికత, లైసెన్స్ గడువు, లైసెన్దారుని వివరాలు తెలుసుకోవచ్చని, హెచ్ యు ఐ డి హాల్ మార్క్ గల ఆభరణాల ప్రామాణికత తెలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఐఎస్ జిల్లా ప్రతినిధి రాళ్ళబండి రాజన్న, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

*** నియోజకవర్గ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి**

**గుమ్మడిదల, ఏప్రిల్ 21, సమయం న్యూస్ :** ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పటాన్చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన గుమ్మడిదలలో సోమవారం ఏర్పాటుచేసిన మండల ముఖ్య కార్య కర్తల సన్నాహాక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా ఏర్పాటైన పార్టీ మన బి ఆర్ ఎస్ పార్టీ అని అన్నారు. రజతోత్సవ సభ కు అధిక సంఖ్యలో వెళ్లి విజయవంతం చేయాలని వారు కోరారు. అనంతరం చలో వరంగల్ వాల్ పోస్టర్ ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోలన్ బాల్ రెడ్డి, మెట్టు కుమార్ గౌడ్, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, వెంకటేశం గౌడ్,మాణిక్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజ్ఞాన శాస్త్రాలపై ఉచిత సైన్స్ శిక్షణ శిబిరం

*** జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 సమయం న్యూస్: వేసవి సెలవులలో జిల్లా కేంద్రంలోని సైన్స్ కేంద్రంలో విజ్ఞాన శాస్త్రాలపై ఉచిత సైన్స్ శిబిరం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు లతో కలిసి సైన్స్ సమ్మర్ క్యాంప్ గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రయోగాత్మక విద్యను ప్రోత్సహిస్తూ, విద్యార్థి దశ నుండి విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి పెంచుకునేలా అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ఈ క్రమంలో వేసవి సెలవులలో ఏప్రిల్ 25 నుండి 12 రోజుల పాటు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గల జిల్లా సైన్స్ కేంద్రంలో ఉచిత సైన్స్ శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నూతన ఆవిష్కరణలు రూపొందించడంలో మమేకమై, భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. శిబిరం కొరకు ఇప్పటి వరకు 212 మంది విద్యార్థులు తమ వివరాలు నమోదు చేసుకున్నారని, ప్రభుత్వ సంబంధిత పాఠశాలలలో 9, 10 తరగతుల విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని,




6 నుండి 10 తరగతుల వరకు ఉన్న పాఠ్యాంశాల సైన్స్ ప్రయోగాలను విద్యార్థులతో ప్రత్యక్షంగా చేయించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని, గూగుల్ ఫారం తో రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులలో జిల్లాలో మొత్తం 100 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని, ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## యాసంగి వరిధాన్యం బకాయిలు పూర్తిగా చెల్లించాలి

*** జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21, సమయం న్యూస్:** జిల్లాలో యాసంగి 2022..23 సంవత్సరానికి సంబంధించి వరిధాన్యం బకాయి ఉన్న రైస్ మిల్లర్లు బకాయిలను వెంటనే పూర్తిగా చెల్లించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, రైస్ మిల్లర్లతో బకాయి చెల్లింపులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో యాసంగి 2022..23 సంవత్సరానికి గాను రైస్ మిల్లులకు కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా ఆక్షన్ వరిధాన్యం బకాయి ఉన్న దాదాపు 87 కోట్ల రూపాయలను రైస్ మిల్లర్లు వెంటనే చెల్లించాలని, 1 కోటి రూపాయల లోపు ఉన్న వారు తక్షణమే చెల్లించాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఆక్షన్ వరిధాన్యం బకాయి పూర్తి చేసి, యాసంగి 202425కు సంబంధించి వరిధాన్యం దిగుమతి చేసుకోవడానికి సంసిద్ధంగా ఉండాలని, అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. సహాయ పౌరసరఫరాల అధికారి, అసిస్టెంట్ గ్రేడ్ 1 అధికారి, జిల్లా రైసిమిల్లర్లు, సంబంధిత అధి కారులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం

*** జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 సమయం న్యూస్:** భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన అంశాలను రైతులు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలో గల రైతువేదికలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, తహశీల్దార్ శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం



తో భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ చట్టంలో హక్కులు, రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం జరుగుతుందని వివరించారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూ సమస్యల పరిష్కారానికి అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, భూధార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణతో పాటు మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వం, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అవకాశం వంటి అంశాలను పొందుపర్చడం జరిగిందని తెలిపారు. భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఏప్రిల్ 30 వరకు జిల్లాలోని అన్ని మండలాలలో సదస్సులు నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, దీని కోసం కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలి పారు. ఎంపిక చేసిన మండలంలో జూన్ 2 వరకు సమస్యల పరిష్కరించి, మిగిలిన మండలాలలోని సమస్యలను గుర్తించి, ఆగస్టు 15 లోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, సర్వే ప్రక్రియలో సంబంధిత సర్వేయర్లు, ఇతర అధికారుల నియామకంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.



## ప్రజా అవసరాల కోసం 50 ఎకరాల భూమిని కేటాయించండి

*** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**

*** మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి తహసిల్దార్ పరమేశం కు వినతిపత్రం అందజేత**

**గుమ్మడిదల, ఏప్రిల్ 21** : ప్రజా అవసరాల కోసం గుమ్మడిదలలో 50 ఎకరాల భూమిని కేటాయించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తహసీల్దార్ ను కోరారు. ఈ మేరకు సోమవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన తహసిల్దార్ పరమేశం కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుమ్మడిదల మండలంలో వ్యవసాయ ఆధారిత గ్రామాలు అధికంగా ఉన్నాయని, రైతులు పండించిన పంటల నిల్వకు గోడౌన్ ల అవసరం ఉందన్నారు. గోడౌన్ తో పాటు గురుకుల పాఠశాల, కళాశాల, మినీ స్టేడియం ఏర్పాటుకు స్థలం కావాలన్నారు. సర్వేనెంబర్ 109 లో 50 ఎకరాల స్థలాన్ని వీటి కోసం కేటాయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంచార కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 సమయం న్యూస్: రాష్ట్రంలో విద్య, ఉద్యోగం, ఆర్థిక, రాజకీయ రంగాలలో అట్టడుగు స్థానాలలో ఉన్న కులాలైన సంచార జాతుల్లో ఉన్న బిసి కులాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సంచార జాతుల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వైద్య భాస్కర్, జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్మల శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, రాష్ట్ర జనాభాలో బీసీలు 56 శాతం ఉంటే, అందులో దాదాపు 10 శాతం జనాభా సంచార జాతుల వారు ఉన్నారని, ఈ సంచార జాతుల కులాల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలలో ఉన్న కొన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, అదే విధంగా సంచార కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి, చైర్మన్ ను నియమించి, కార్పొరేషన్ కు ప్రత్యేకంగా 5వేల కోట్ల రూపాయల బడ్జెట్ ను విడుదల చేయాలని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని



కోరారు. రాష్ట్రంలో దాదాపు 50 కి పైగా సంచార కులాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోకపోవడం బాధాకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నామని గొప్పలు చెప్పుకున్నా సంచార కులాల వారికి ఎలాంటి ఫలాలు చెందడం లేదని అవన్నీ పక్కదారి పడు తున్నాయని ఆరోపించారు. పాలక ప్రభు త్వాలు సంచార కులాల పై ప్రత్యేక దృష్టి సారించి, సంచార కులాల అభివృద్ధికి దోహదపడాలని డిమాండ్ చేశారు.



## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**మందమర్రి, ఏప్రిల్ 21 సమయం న్యూస్:** పట్టణంలోని పాత బస్టాండ్ మారుతి నగర్ లో సోమవారం ఐదు లక్షల నిధులతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకుడు, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కృషితోనే పట్టణంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని, అందులో భాగంగానే ఈ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ DE రఘు

మేడ్చల్ జిల్లా : నాగారం మున్సిపల్ DE రఘు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు.11 లక్షల రూపాయల రోడ్డు పనులకు 16% ఇవ్వాలి అని కాంట్రాక్టర్ నీ డిమాండ్ చేసిన డి ఈ రఘు.డి ఈ రఘు తో పాటు వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్,రాకేష్ లను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు.నాగా రం మున్సిపాలిటీలో రమేష్ అనే కాంట్రా క్టర్ వద్ద లక్ష రూపాయలు లంచం తీసుకుం టుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.నాగారం మున్సిపల్




కార్యాలయంలో కొనసాగుతున్న ఏసీబీ సోదాలు. జనవరి 27 వ 2025 సంవత్సరం నుండి ఇక్కడ మున్సిపాలిటీ పదవి కాలం పూర్తి అయింది.ఆరోజు నుండి జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్త స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టారు. జిల్లా అధికారి స్పెషల్ ఆఫీ సర్ ఉన్న అధికారులు ఇలా లంచం ఎంత వరకు సమంజసం అంటున్న మున్సిపల్ ప్రజలు.స్థానిక మాజీ వార్డు మెంబర్ మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ పదవి కాలం పూర్తి అయిన రోజు నుండి మున్సిపాలిటీ మొత్తం అవినీతికి అడ్డాగా మారింది.స్పెషల్ ఆఫీసర్ అయిన స్పం దించి ఇప్పటికీ అయిన మున్సిపాలిటీ పై దృష్టి పెట్టాలి అని అన్నారు.



## చలో వరంగల్ బహిరంగ సభ

**అంబర్ పేట, ఏప్రిల్, 21, (సమయం న్యూస్):** బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అంబర్ పేట డివిజన్ లో అంబర్ పేట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్ ఆధ్వర్యంలో డివిజన్ వ్యాప్తంగా 30 దిమ్మెలను, జెండాలను ఏర్పాటు చేస్తున్నారు. అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ జెండా ఆవిష్కరణ తర్వాత పెద్ద ఎత్తున ర్యాలీగా వరంగల్ సభకు బయలు దేరనున్నారు. బిఆర్ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# భూభారతి తో భూ సమస్యల సత్వర పరిష్కారం

* **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

జయశంకర్ భూపాల పల్లి ఏప్రిల్21(సమయం న్యూస్) : నూతన భూ భారతి చట్టంతో భూముల హక్కులు భద్రత తో పాటు భూ సమస్యలు సత్వర పరిష్కారం జరుగుతాయని, రైతుల మేలుకోసం ప్రజాపాలనలో చారిత్రక మార్పు అని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏ.ఎస్.ఆర్ ఫంక్షన్ హాలులో జరిగిన భూ భారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టం అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత భూమి ప్రజలకు మరొక తల్లి తండ్రి అని భూమికి అన్ని హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం తెచ్చిన




ధరణి వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, రెవెన్యూ అధికారులు పని చేయడం లేదని అసత్య ప్రచారం చేసి ప్రజల్లో అధికారులను చులకన చేసారని తెలిపారు. ధరణి వల్ల పట్టాలు కాక ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. గతంలో తమ ప్రభుత్వం అధికారంలో పటిష్టమైన ఉన్నపుడు పట్వారి వ్యవస్థ ఉండేదని రకం రశీదును ఆధారంగా తీసుకొని అమ్ముకున్న, కొను గోలు చేసిన ఇద్దరు వ్యక్తుల వివరాలు పహణి లో పక్కాగా నమోదు చేసేవారని అన్నారు. ప్రతి సంవత్సరం జమాబంది చేసి పట్టాకాలంలో కొనుగోలు దారు పేర్లు ఎక్కించడం వల్ల భూమి హక్కులు కల్పించారని తెలిపారు. గత ప్రభుత్వాహయంలో ధరణి పేరుతో ప్రజల భూములను దగా, దోపిడీ చేశారని, అనేక అక్రమాలు చేసి, వాళ్ళ కడుపులు నింపుకున్నారు తప్ప పేదలకు న్యాయం చేయలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో వేసి రైతులకు న్యాయం చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం, రైతులకు ఒక ఆదర్శవంతమైన చట్టాన్ని తీసు కొచ్చామని తెలిపారు. భూ మాత చట్టాన్ని 9 మంది సీనియర్ అధికారులతో కమిటీ వేసి భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో అధ్యయనం చేసి కష్టపడి ప్రజలకు అనుకూలమైనటువంటి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నుకొని ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకుంటున్నామని, వాటిని క్రోడీకరించి ఇంకేమైనా చట్టంలో జత చేయాల్సిన విషయాలు ఉంటే జాతచేస్తామని తెలిపారు. తదుపరి మన జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని భూ భారతిలో చేర్చి రైతుకు వెసులుబాటు కల్పించే విధంగా పట్టాలివ్వాలి, హక్కులు కల్పించే విధంగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ధరణి వల్ల రైతులు కార్యాలయాలు చుట్టూ తిరిగి విసిగి వేసారి, అధికారుల మీద పెట్రోల్ పోసిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ధరణి వల్ల ప్రజలు నానా అవస్థలు పడ్డారని తెలిపారు. కొత్తపల్లి గ్రామంలో సుమారు 70 సంవత్సరాలు నుండి సాగు చేసుకుంటున్న భూమికి పట్టాలు, పాస్ బుక్ రాకపోవడం వల్ల రైతు బంధు, రైతు బీమా, బ్యాంక్ రుణాలు రాక అమ్ముకుందామంటే రిజిస్ట్రేషన్ లేక పేద రైతులు అనేకమంది ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

మందమర్రి, ఏప్రిల్ 21 సమయం న్యూస్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం బి 1 క్వార్టర్ లో పలువురు లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అంద జేయడం జరిగిందన్నారు. పేదరికంతో బాధపడుతూ కార్పొరేట్ వైద్యం అందని పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉంటూ, వారికి ఆసరా కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్య క్షుడు ఉపేందర్ గౌడ్ నాయకులు సొత్కు సుదర్శన్, యువజన కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్, సేవాదళ్ పట్టణ అధ్యక్షుడు ఉదయ్ కుమార్, రాచర్ల గణేష్, మండల కాంగ్రెస్ నాయకుడు గందె రాంచందర్, చిర్రకుంట గ్రామ మాజీ సర్పంచ్ ఓడ్నాల కొమరయ్య లు పాల్గొన్నారు.




సీతంపేట మండలంలోని స్థానిక కూటమి కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరింకాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారించేసిన పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ.

*- సమయం న్యూస్, పాలకొండ*



## గజ్వేల్ నియోజకవర్గంలో రాళ్లవాన

* **ములుగులో పిడుగుపాటుకు కూలిన ఇల్లు**
* **జగదేవపూర్ మండలంలో గాలి దుమారం, రాళ్ళ వాన**

గజ్వేల్, ఏప్రిల్ 21: గజ్వేల్ నియోజక వర్గం లో సోమవారం రాళ్లవాన బీభత్సం సృష్టించింది. జగదేవపూర్ మండలంలో పలుచోట్ల బలమైన ఈదురుగాలులు వీయడంతో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి, కోళ్ల ఫారాలు పలు దుకాణాల పైకప్పు రేకులు ఎగిరిపోయాయి. పలుచోట్ల ఆస్తి నష్టం సంభవించింది. మండల పరిధిలోని పీర్లపల్లి లో భారీ స్థాయిలో రాళ్లవాన కురిసింది. దీంతో పంటలన్నీ నెలకొరిగాయి. ములుగు మండలం బస్వాపూర్ గ్రామంలో కురుమ రామాంజనేయులు ఇంట్లో పిడుగు పడి ఇళ్లు ధ్వంసం అయింది. పిడుగు పడే సమయంలో ఇంట్లో వసంత మహిళ ఒకటి ఉండగా ఆమెకు స్వల్ప గాయాలయ్యాయి. రాళ్లవానకు దెబ్బతిన్న పంటలను మంగళవారం కలెక్టర్ మను చౌదరి పరిశీలించనున్నారు.



బల్దియా పరిధి 28 వ డివిజన్ లో సాధారణ నిధులు రూ.55 లక్షల అంచనా వ్యయం తో నిర్మించనున్న సి సి రోడ్డు డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ.... ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి కార్పొరేటర్ గందే కల్పన నవీన్ ఏఈ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

*వరంగల్ ఏప్రిల్21(సమయం న్యూస్)*



## టెక్మల్ మండల కేంద్రంలో పి హెచ్ సి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్, ఏప్రిల్21, (సమయం న్యూస్):** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ గారి చేసిన కృషి ఫలితమే మారుమూల మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడానికి కారణమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం టేక్మాల్ మండలం ఎల్లుపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఆరోగ్య కేంద్రంలో కలియతిరిగి వైద్య సేవలు, వసతులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య పరంగా విద్యాపరంగా జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సలహాలు సూచనలు మార్గదర్శికంగా పని చేస్తున్నాయని తద్వారా వైద్య సేవలు విస్తృతం పరిచి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు ఆందోల్ కాన్స్టెన్సీ అల్లాదుర్గ్ రేగోడు చాలా వెనుకబడిన ప్రాంతాలుగా ఉంటాయని నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలు నివసిస్తున్నారని ఇంతకుముందు వైద్య సేవలు పొందడానికి సదూర ప్రాంతాలకు వెళ్లి ప్రజలు ఇబ్బంది పడే వారిని ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిందని 20వేల జనాభా ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసుకోవడం ప్రజలకు వైద్య సేవలు ఎంతో మెరుగుపడతాయి అన్నారు. సబ్ సెంటర్ ను అప్ గ్రేడ్ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనిచేస్తుందని రాబోవు రోజుల్లో 24 గంటలు పనిచేసే ఆరోగ్య కేంద్రం వస్తుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటైన మొదటి రోజే పూర్తిస్థాయిలో సిబ్బంది నియమించడం మౌలిక వసతులు కల్పించడం పట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ సేవలను కలెక్టర్ కొనియాడారు. ఆరోగ్య కేంద్రాన్ని సక్సెస్ గా రన్ చేయడానికి బాధ్యతగా తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, మెడికల్ సిబ్బందిని ఆదేశించారు. మన జిల్లాకు వైద్య ఆరోగ్యశాఖ పరంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని రాష్ట్రం మొత్తంలో మన జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల, గణనీయమైన వైద్య సేవలు, వైద్య సిబ్బంది సమయపాలనలో ఆదర్శంగా నిలుస్తారన్నారు.

# భూ భారతి.. చారిత్రాత్మక చట్టం

* **భూ భారతి ద్వారా భూములకు భరోసా**
* **స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి**
* **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

స్టేషన్ ఘనపూర్, ఎప్రిల్21 ( సమయం న్యూస్) : స్టేషన్ ఘనపూర్ మండలం లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం పైన అవగాహన సదస్సు లో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం పైన జరుగుతున్నా అవగాహన సదస్సుల్లో భాగంగా శనివారం స్టేషన్ ఘనపూర్ లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు లో స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ పాల్గొన్నారు.



ముందుగా భూభారతి చట్టం లోని ప్రభుత్వ మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఈ సందర్భంగా శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ భూ సమస్య లను పరిష్కరించడానికి, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎప్పటికప్పుడు ప్రభుత్వం కొత్త చట్టాలను రూపొందిస్తుందని తెలిపారు. ధరణి కంటే అత్యంత ఉత్తమ మైన పోర్టల్ భూ భారతి అని పేర్కొన్నారు. దాదాపు 10 లక్ష ల సాధాబైనామ దరఖాస్తు లను పరిష్కరించడానికి భూ భారతి ద్వారా మంచి అవకాశం వచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో గ్రామ పరిపాలన అధికారి వస్తారని , భూ భారతి చట్టం ద్వారా అప్పీల్ వ్యవస్థ ఏర్పడిందని.. ఇలా రెవెన్యూ వ్యవస్థ ను ప్రభుత్వం మరింత పటిష్టం చేస్తోందన్నారు. అవగాహన సదస్సు లో రైతులు తెలియజేసే సలహాలు, సూచనలను కూడా పరిగణలోకి తీసు కోవలన్నారు. అనంతరం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతు..... భూ భారతి చట్టం ద్వారా బహుళ ప్రయోజనాలు ఉన్నాయన్నారు. భూ భారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టంతో భూములకు భరోసా లభిస్తుందన్నారు. భూ భారతి లో అప్పీల్ వ్యవస్థ ఉందని..సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూమి సర్వే నెంబర్ , సరిహద్దులు , పూర్తి వివరాలు ఏర్పాటు చేసి ప్రతి భూమికి మున్ముందు భూదార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పహాణి లని ఆన్లైన్ లోనే కాక. అఫ్ లైన్ లో కూడా భద్రపరచడం జరుగుతుందన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య, మండల తహసీల్దార్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు

# పంజాబ్ ఓటమి.. ట్రోల్స్‌పై శ్రేయస్ సోదరి స్ట్రాంగ్ కౌంటర్



శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలోని పంజాబ్ కింగ్స్‌కు తన సొంతమైదానం ముల్లాన్‌పూర్‌లో ఓటమి ఎదురైంది. అన్ని విభాగాల్లో రాణించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రివేంజ్ తీర్చుకుంది. చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీపై పంజాబ్ గెలిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు శ్రేయస్ సేనపై విజయం సాధించడంతో ఆర్సీబీ అభిమానుల సంబరాలు ఆకాశాన్నంటాయి. ఈ క్రమంలో తనపై సోషల్ మీడియా వేదికగా తనపై ట్రోలింగ్ జరిగిందని శ్రేయస్ అయ్యర్ సోదరి శ్రేష్ట అయ్యర్ పేర్కొన్నారు. అయితే, ఆ ట్రోలర్లకు ఘాటుగానే తనదైన శైలిలో ఘాటు రిప్లయ్ ఇవ్వడం గమనార్హం. ''జట్టుకు మద్దతుగా నిలిచినందుకు కుటుంబాన్నే తప్పుబట్టే కొందరిని చూస్తుంటే చాలా బాధేస్తోంది. మరీ కిందిస్థాయికి దిగజారాల్సిన అవసరం ఏముంది? నా వైపు వేలెత్తి చూపే వారి మైండ్‌సెట్‌ను చూస్తుంటే నవ్వు తెప్పించడమే కాకుండా.. ఒక్కోసారి ఇబ్బంది కరంగానూ ఉంది. నేను చాలా మ్యాచ్‌లను ప్రత్యక్షంగా చూశాను. అయితే, మీరు మాత్రం వెనకుండి ట్రోలింగ్ చేయడంలోనే బిజీగా ఉన్నట్లు ఉన్నారు. మీరు వాస్తవాలను పట్టించుకుంటారని అనుకోవడం లేదు'' అని పోస్టు చేశారు.

**ఈ మద్దతు ఎప్పటికీ ఆగదు..**

''మీరు ఎంత విమర్శలు చేసినా నా సోదరుడికి, అతడు ఆడే జట్టుకు నా మద్దతు కొనసాగుతూనే ఉంటుంది. మీ అవాస్తవ విమ ర్శలు నన్నేమీ చేయవు. విజయం లేదా ఓటమి ఏదైనా సరే ఎల్లవేళలా నా మద్దతు వారికి ఉంటుంది. ఈసారి పంజాబ్‌కు కలిసిరాలేదు. క్రీడల్లో ఓటములు సర్వసాధారణం. ఆన్‌లైన్‌లో ద్వేషాన్ని టైప్ చేయడం కంటే ఇంకేదైనా చేసి ఉంటే బాగుండేది. మీరు చేయలేదని చేస్తోన్న వ్యక్తి కోసం వచ్చేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించండి'' అని శ్రేష్ట పోస్టు పెట్టారు.

## సీఎస్కేపై సూపర్ ఇన్నింగ్స్.. రోహిత్ శర్మకు కొత్త నిక్ నేమ్.. స్పెషల్ గిఫ్ట్



ఐపీఎల్ 2025 సీజన్ ఆరంభంలో ముంబయి ఇండియన్స్ బ్యాటర్ రోహిత్ శర్మ పెద్ద ఇన్నింగ్స్‌లు ఆడలేకపోయాడు. మ్యాచ్ మ్యాచ్‌కూ మెరుగవుతున్న హిట్‌మ్యాన్.. ఆదివారం చెన్నై సూపర్ కింగ్స్‌పై చెలరేగిపోయాడు. 45 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సుల సాయంతో 76 పరుగులు చేసి అజేయంగా నిలవడంతోపాటు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. రోహిత్‌తోపాటు సూర్యకుమార్ (68*; 38 బంతుల్లో) అదరగొట్టడంతో సీఎస్కేపై ముంబయి ఘన విజయం సాధించింది. రోహిత్ భారీ ఇన్నింగ్స్ ఆడటంతో అభిమానులతోపాటు మేనేజ్‌మెంట్ కూడా ఫుల్ ఖుషీ అవుతోంది. చెన్నైతో మ్యాచ్ అనంతరం డ్రెస్సింగ్ రూమ్‌లో జరిగిన సమావేశంలో రోహిత్ శర్మపై ముంబయి ఇండియన్స్ హెడ్ కోచ్ మహేల జయవర్ధెనె ప్రశంసలు కురిపించాడు. అంతేకాదు 'మావెరిక్' అని కొత్త నిక్ నేమ్ పెట్టి కొత్త సన్ గ్లాసెస్ గిఫ్ట్‌గా ఇచ్చాడు.

## అందుకే ఒప్పుకున్న



'కేజీఎఫ్'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ శ్రీనిధి శెట్టి. ఫస్ట్‌మూవీతోనే స్టార్ హోదా సంపాదించుకుంది. కానీ యష్ లాంటి అగ్ర హీరోతో కలిసి తెరపై మెరిసిన, ఆ తర్వాత మాత్రం ఆమె కెరీర్ ఊహించిన దిశగా సాగలేదు. అందులో విక్రమ్ సరసన చేసిన 'కోబ్రా' ఒకటి. అయినా సరే నిరుత్సాహపడకుండా.. ఇప్పుడు టాలీవుడ్‌లో తన రెండో ఇన్నింగ్స్ స్టార్ట్ చేయాలని ఉత్సాహంగా ఉంది శ్రీనిధి. ప్రస్తుతం నాని హీరోగా నటిస్తున్న ''హిట్: ది థర్డ్ కేస్' చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. శైలేశ్ కొలను తెరకెక్కిస్తున్న ఈ సినిమా.. మే 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ చిత్రాన్ని అంగీకరించడానికి కారణాన్ని వివరించింది. 'హిట్ 3 స్క్రిప్ట్ నా దగ్గరకు రాగానే క్షణం కూడా ఆలోచించకుండా అంగీకరించాను. నాని అంటే ఓ బ్రాండ్. ఆయన మూవీలో ఆఫర్ వచ్చినప్పుడు ప్రశ్నలు అడగకుండా అంగీకరించాలి. నేను ఇందులో ఆయన భార్యగా కనిపించనున్నాను. నేను ప్రోమోలో ఎక్కువగా కనిపించలేదు. కానీ, నా పాత్ర చాలా శక్తివంతమైనది. ఈ మూవీ నా కెరీర్‌కి మంచి గ్రాఫ్‌ని అందిస్తుందని కోరుకుంటున్నా' అని శ్రీనిధి చెప్పుకొచ్చింది.

## సినిమా

# 'తమ్ముడు' రిలీజ్ డేట్ ఫిక్స్?



చాలా ఆశలు పెట్టుకుని చేసిన రాబిన్ హుడ్ తీవ్రంగా నిరాశపరచడంతో నితిన్ ఫ్యాన్స్ 'తమ్ముడు' కోసం ఎదురు చూస్తున్నారు. వకీల్ సాబ్ తర్వాత అదే దిల్ రాజు బ్యానర్ లో దర్శకుడు వేణు శ్రీరామ్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా కావడంతో భారీ అంచనాలే ఉన్నాయి. తాజాగా మూవీ రిలీజ్ డేట్ ఖరారైనట్లు తెలుస్తోంది. ఈ ఏడాది జులై 4న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సినీ వర్గాలు వెల్లడించాయి. దీనిపై త్వరలోనే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ కూడా వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ మూవీలో కాంతారా ఫేమ్ సప్తమి గౌడ హీరోయిన్ గా, లయ కీలక పాత్రలో కనిపించనున్నారు. అక్కా తమ్ముడి సెంటిమెంట్ నేపథ్యంలో ఈ సినిమా ఉంటుందని సమాచారం. కాగా ఈ మూవీ విడుదల తేదీ ఇప్పటికే పలుమార్లు వాయిదా పడింది.

# క్లాసిక్ లుక్



టాలీవుడ్‌లోకి ఇటీవల ఎంట్రీ ఇచ్చిన కొత్త హీరోయిన్లలో రాశి సింగ్ ఒకరు. 'జెమ్' సినిమాతో తెరంగేట్రం చేసిన ఈ ముద్దుగుమ్మ.. అంతకుముందు 14 ఏండ్ల వయసులోనే ఓ కమర్షియల్ యాడ్ లోనూ నటించింది. స్టార్టింగ్‌లో ఎయిర్ హోస్ట్ గా కెరీర్ ను ప్రారంభించింది. ఆ తర్వాత హైదరాబాద్ లో ఉద్యోగం చేసుకుంటూ నటన మీద ఉన్న మక్కువతో చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఆది సాయికుమార్ 'శశి' మూవీతో మంచి గుర్తింపు పొందింది. పోస్టర్, ప్రేమ్ కుమార్ వంటి మూవీల్లోనూ అలరించింది. ఈ మధ్యకాలంలో భూతద్దం భాస్కర్ నారాయణలోనూ మెప్పించింది ఈబ్యూటీ. సుహాస్ హీరోగా నటించిన 'ప్రసన్నవదనం'తో ఇటీవల ఆడియన్స్‌ను పలకరించింది రాశి సింగ్. నటనా నైపుణ్యంతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు కోసం ప్రయత్నిస్తోంది, అయితే ఇంకా పెద్ద హిట్ కోసం ఎదురుచూస్తోంది. సినిమా చాన్సులు ఎలా ఉన్నా సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్ గా ఉంటుంది ఈభామ. ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ ఫొటోషూట్ లతో అలరిస్తూ ఉంటుంది. తాజాగా చీరకట్టుతో క్లాసిక్ లుక్‌లో దర్శనమిచ్చింది. రాశి అందాలకు కుర్రకారు మెస్మరైజ్ అవుతున్నారు. ఈ ప్రస్తుతం పిక్స్‌నెట్టింట వైరల్ గా మారాయి.

# అలా.. తొలి భారతీయ నటుడిగా రానా




'రెజిల్ మేనియా'కు ఆహ్వానం అందుకుని, ఆ ఈవెంట్‌లో సందడి చేసిన తొలి భారతీయ నటుడిగా రానా నిలిచారు. అది ఎప్పటికీ మరిచిపోలేని అనుభూతి అంటూ ఆయన ఆనందం వ్యక్తం చేశారు. (వరల్డ్ రెజిలింగ్ ఎంటర్‌టైన్‌మెంట్) మన బాల్యంలో ఓ భాగం. దాన్ని ఇప్పుడు ప్రత్యక్షంగా చూడడం చాలా ఆనందంగా ఉంది. , నేను నటించిన 'రానా నాయుడు' వెబ్‌సిరీస్.. రెండూ ఓటీటీ 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతున్నందుకు హ్యాపీ'' అని పేర్కొన్నారు. డబ్ల్యూడబ్ల్యూఈ.. ప్రతి ఏడాది మార్చి/ఏప్రిల్‌లో నిర్వహించే వేడుకే 'రెజిల్ మేనియా'. 41వ ఈవెంట్ ఈ నెల 19, 20 తేదీల్లో లాస్ వెగాస్‌లో జరిగింది. 1993 తర్వాత ఇన్నేళ్లకు లాస్ వెగాస్ వేదికైంది. తొలిసారిగా ఈ ఏడాది రెజిల్ మేనియా లైవ్ స్ట్రీమింగ్ ఇచ్చారు.



## ఆ పోస్ట్‌ను లైక్ చేసి వార్తల్లో నిలిచిన సమంత

వ్యక్తిగత జీవితంలో ఎదురైన పలు సంఘటనల తర్వాత ఆరోగ్యం, ఆత్మస్థైర్యం, మహిళల సంరక్షణ వంటి విషయాలపై గత కొంతకాలంగా నెటిజన్లకు సందేశాలు ఇస్తున్నారు నటి సమంత. బంధాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో వచ్చే పోస్టులను ఆమె లైక్ లేదా షేర్ చేస్తున్నారు. ఈక్రమంలోనే ఆమె తాజాగా వైవాహిక బంధాలు విచ్ఛిన్నం కావడంపై వచ్చిన ఒక సోషల్‌మీడియా పోస్ట్‌ను లైక్ చేశారు. అనారోగ్యంతో ఉన్న భార్యను వదిలించుకోవడానికే భర్త మొగ్గు చూపుతున్నారనే సర్వే గురించి ఉన్న ఈ పోస్ట్‌ను ఆమె లైక్ చేయడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. సక్సెస్ వెర్స్ అనే ఇన్‌స్టా ఖాతాలో ఆరోగ్యం, అనుబంధం వంటి విషయాలపై తరచూ ఆసక్తికరమైన పోస్టులు వస్తుంటాయి.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net
Mobile No. 98660 19778, 89789 60131.